


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 31 | ఆగస్టు | 2025 | పేజీలు : 8


# వణికిస్తున్న జ్వరాలు!




డెంగీ అటాక్....

జ్వరం... జలుబు... దగ్గు...

సీజనల్ రోగులతో ఆసుపత్రులు కిట కిట

వైరల్ ఫీవర్లతో ఆసుపత్రులకు పరుగులు

కిట కిటలాడుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుప్రతులు

ఉమ్మడి జిల్లా లో దోమల స్వైర విహారం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 30, మేజర్ న్యూస్...

సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా లో రోజు రోజుకూ సిజనల్ జర్వ పీడితుల సంఖ్య పెరుగుతుంది. వాతావరణ మార్పులతో జనం సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుప్రతుల్లో రోగుల రద్దీ పెరిగింది. పడుతూ ఆగుతున్న వర్షాలు, మళ్లీ ఎండలు ఇలా వాతావరణంలో తీవ్రమైన మార్పులతో పాటు అపరిశుభ్రతతో ఉమ్మడి జిల్లాలో దోమలు పెరుగుతున్నాయి. ఇప్పటికే వైరల్ ఫీవర్ ఉండగా ఇటీవల ప్రాణాంతక డెంగీ బాధితుల సంఖ్య పెరుగుతుంది. వైరల్ ఫీవర్ లు, జలుబు , జ్వరాల తో ఉమ్మడి జిల్లా ప్రజలు బాధపడుతున్నారు. మరో వైపు క్రమంగా డెంగీ అటాక్ చేస్తుంది. డెంగీ బాధితులు పెరుగుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతీ వర్షాకాలం సీజన్ మొదలైందంటే డెంగీకీ భయపడాల్సి వస్తోంది. సీజన్‌లో దోమలు పెరుగుతున్నాయి క్రమంగా మిగతా 2లో..

## ప్రపంచంలోనే సమాచార హక్కు చట్టం అమలులో
# తెలంగాణ ఎనిమిదవ స్థానం

దరఖాస్తుదారులకు నిర్ణీత గడువు లోపు సమాధానాలు

ఇవ్వకపోతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగదు జరిమానా

క్షేత్రస్థాయిలో సమాచార హక్కు చట్టం

కమిషన్ బృందం పర్యటిస్తుంది

అధికారులు చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

ఆర్టిఐ కమిషనర్ల బృందం




3 లో



## పొలం పనులకు పోక యూరియా రాక
# రైతన్నల ఆందోళన

పొలం పనులు మానేసి

పొద్దున్నే సద్ది తెచ్చుకుని

ఆకుల్లో అన్నం తింటూ

నిరీక్షిస్తున్న అన్నదాత

యూరియా కోసం రైతుల

పడిగాపులు పట్టింపు

లేని ప్రభుత్వం

నర్సింహులపేట,ఆగస్టు30 సూర్య మేజర్ న్యూస్: పొలం పనులకు పోక యూరియా రాక రైతన్నల ఆందోళన, యూరియా కోసం రైతుల పడి కాపులు పట్టించుకోని ప్రభుత్వం.రైతన్నలకు యూరియా కష్టాలు తప్పడం లేదు పొలం పనులు మానేసి పొద్దున్నే సద్ది తెచ్చుకుని ఒక్క బస్తా అయినా వస్తే చాలు అని ఎదురుచూపులు చూస్తూ గోదాముల వద్ద నిరీక్షిస్తున్నారు. మండల వ్యాప్తంగా రైతులు నాట్లు వేసి 20 రోజులు దాటినా యూరియా అందడంలేదని ,పంట మిగతా 2లో..

# ప్రజల శాంతి భద్రతే.. పోలీస్ శాఖ ధ్యేయం

జిల్లా ఎస్పీ శబరీష్ ముందు

లొంగిపోయిన ఏడుగురు మావోయిస్టులు




5 లో

## ఇంట్లోకి దూసుకెళ్లిన బస్సు
# డ్రైవర్ మృతి



2 లో

### పొలం పనులకు పోక యూరియా రాక

## రైతన్నలు ఆందోళన



మొదటి పేజీ తరువాయి..

ఎదుగుదలపై తీవ్ర ప్రభావం ఉంటుందని వందల మంది రైతులు వాపోతున్నారు.శనివారం ఉదయం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు వ్యవసాయం పనులు మానేసి వేకువ జామునుండే నిరీక్షిస్తున్నారు.అసలు యూరియా వస్తుందా రాదా అని కూడా చెప్పే పరిస్థితుల్లో ఏ అధికారి లేరని విమర్శిస్తున్నారు. అంబేద్కర్ సెంటర్లో రైతులు ధర్నా నిర్వహించగా విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై సురేష్ రైతులకు సర్ది చెప్పి ఆందోళనను విరమింబించేశారు. అయినప్పటికీ నలుగురికి అన్నం పెట్టే అన్నదాతలు అష్టకష్టాలు పడుతుండడంతో పలు సంఘాల నాయకులు మద్దతు తెలియజేసి సకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా రైతులకు పంపిణీ చేయాలని హెచ్చరించారు.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం మనుగడలో కొనసాగిన చరిత్ర లేదని వారు అన్నారు.

### డోర్నకల్ సీఐగా చంద్రమౌళి బాధ్యతలు స్వీకరణ



డోర్నకల్ ఆగస్టు30 మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ సీఐ గా చంద్రమౌళి శనివారం బాధ్యతలుస్వీకరించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్బి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న చంద్రమౌళి డోర్నకల్ సిఐ గా బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన భూక్య రాజేష్ ఇటీవల 30,000 లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు దొరికాడు. డోర్నకల్ సీఐ గా చంద్రమౌళి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఇటివల డోర్నకల్ సిఐ రాజేష్ నాయక్ ఏసిబి దాడుల్లో పట్టుబడిన సంగతి అందరికి తెలిసిందే.ఈ పరిస్థితిలో డోర్నకల్ పోలిస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు గణపతి నవరాత్రులు నేపథ్యంలో అతి కోద్దికాలంలో నూతన సిఐగా చంద్రమౌళి ని జిల్లా ఎస్పీ నియమించారు.సవాళ్ళ నేపధ్యంలో డోర్నకల్ పోలీసు స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు రక్షించి డోర్నకల్ ప్రజలకు పోలీసు వారిపై నమ్మకం పెరిగే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### ఇంట్లోకి దూసుకెళ్లిన బస్సు... డ్రైవర్ మృతి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 30,మేజర్ న్యూస్ (సూర్య):రోడ్డు ప్రమాదం లో బస్సు డ్రైవర్ మృతిదంతాలపల్లి మండలంలో శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేట్ బస్సు ఖమ్మంలో జరిగిన వివాహానికి హాజరై వరంగల్ కు వెళ్తుంది. దంతాలపల్లి మసీద్ దాటాక రోడ్డుపై ఉన్న గుంతను తప్పించే క్రమంలో బస్సు ఒక్కసారిగా అదుపు తప్పి పక్కనే ఉన్న ఓ ఇంటివైపు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ అక్కడిక్కడే మృతి చెందాడు. బస్సులో దాదాపు 30 మంది ప్రయాణికులు ఉన్నారు. వారికి గాయాలు అయినట్లు తెలిసింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.దంతాలపల్లి మండలంలో శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేట్ బస్సు ఖమ్మంలో జరిగిన వివాహానికి హాజరై వరంగల్ కు వెళ్తుంది. దంతాలపల్లి మసీద్ దాటాక రోడ్డుపై ఉన్న గుంతను తప్పించే క్రమంలో బస్సు ఒక్కసారిగా అదుపు తప్పి పక్కనే ఉన్న ఓ ఇంటివైపు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ అక్కడిక్కడే మృతి చెందాడు. బస్సులో దాదాపు 30 మంది ప్రయాణికులు ఉన్నారు. వారికి గాయాలు అయినట్లు తెలిసింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# వణికిస్తున్న జ్వరాలు!

మొదటి పేజీ తరువాయి..

బాధితులు పెరుగుతున్నారు. సీజన్ వ్యాధులు విజృంభిస్తుండటంతో జ్వర పీడితులు ఇక వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి వరుస కడుతున్నారు. గత 25 రోజుల్లో సుమారు నాలుగు వేల మంది జ్వర బాధితులు ఎంజిఎం లో చికిత్స పొందినట్లు అధికార వర్గాలు తెలిపాయి. అదేవిధంగా 25 రోజుల్లో సుమారు 75 డెంగీ కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. వాతావరణం లో వైరస్ ప్రభావంతో జలుబు, జ్వారాలు పెరగడానికి కారణమవుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరంప్రారంభంలోనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచిస్తున్నారు.

### ఆసుప్రతులకు పరుగు...

పారిశుద్ధ్య లోపంతో జ్వరాలు ప్రబలుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల వల్ల వైరల్ ఫీవర్లు పెరిగాయి. ఉమ్మడి జిల్లాలో ఆసుప్రతిలో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రైవేట్ ఆ సుప్రతులకు రోగుల తాకిడి పెరిగింది. చాల మంది ఆ సుప్రతులకు వెళ్ల లేక ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఇక ప్రైవేట్ ఆసుప్రతులో దోపిడికి అడ్డ అదుపు లేకుండా పోయిందని వైరల్ ఫీవర్ తో ప్లేట్ లేట్స్ తగ్గుతుండగా ఇదే అదనుగా



డెంగీ భయం చెప్పి అడ్డగోలుగా దోచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవసరం లేకున్నా టెస్టులు, మందులు అంటూ ఆర్థిక దోపిడికి పాల్పడుతుండడంతో బాధితులు బెంబెలెత్తి పోతున్నారు.

# ఉద్యోగ జీవితంలో ఉత్తమ సేవలను అందించిన సమ్మయ్య




### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, ఆగస్టు 30, మేజర్ న్యూస్ సూర్య: రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో దేవులపల్లి సమ్మయ్య ఉత్తమ సేవలను అందించారని, వారి సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టరేట్ లో తహసీల్దారు హోదాలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన దేవులపల్లి సమ్మయ్య కు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేవులపల్లి సమ్మయ్య సహోద్యోగులలో మృదు స్వభావిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. భావి జీవితంలో ఆనందోత్సాహాలతో కుటుంబ సభ్యులు, స్నేహితులలో గడపాలని ఆకాంక్షించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేవులపల్లి సమ్మయ్య రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో ఉద్యోగ ప్రస్థానంలో మంచి పేరును తెచ్చుకున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, ఇతర అధికారులు, టీజీవో టీఎన్జీవో సంఘాల నాయకులు పాల్గొని పదవీ విరమణ పొందిన దేవులపల్లి సమ్మయ్యకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన దేవులపల్లి సమ్మయ్య దంపతులకు కలెక్టర్ జ్ఞాపికను అందజేశారు.



రెవెన్యూ, ఇతర అధికారులు శాఖల అధికారులు, టీజీవో, టీఎన్జీవోస్ సంఘాల నాయకులు శాలువాలు పూలమాలలతో సమ్మయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీజీవో, టీఎన్జీవోస్ రాష్ట్ర, జిల్లా నాయకులు జగన్మోహన్ రావు, రాజేష్ కుమార్ గౌడ్, మాధవరెడ్డి, తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే సమాచార హక్కు చట్టం అమలులో

# తెలంగాణ ఎనిమిదవ స్థానం




**దరఖాస్తుదారులకు నిర్ణీత గడువు లోపు సమాధానాలు ఇవ్వకపోతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగదు జరిమానా**

**క్షేత్రస్థాయిలో సమాచార హక్కు చట్టం కమిషన్ బృందం పర్యటిస్తుంది**

**అధికారులు చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి**

**ఆర్టిఐ కమిషనర్ల బృందం**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30,మేజర్ న్యూస్ (సూర్య ):క్షేత్రస్థాయిలో సమాచార హక్కు చట్టం కమిషన్ బృందం పర్యటిస్తుందని రాష్ట్ర సమాచార కమిషన్ బృందం కమిషనర్ లు బోరెడ్డి అయోధ్య రెడ్డి,పివి శ్రీనివాస రావు, మోహ్సినా పర్వీన్, దేశాల భూపాల్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర సమాచార కమిషన్ బృందం కమిషనర్ లు బోరెడ్డి అయోధ్య రెడ్డి,పివి శ్రీనివాస రావు, మోహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, కలెక్టరేట్ ప్రాంగణంలో పోలీస్ వందనం స్వీకరించి మొక్క నాటారు. అనంతరం జిల్లాలోని పిఐఓస్, ఏపీఐఓస్, సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం అమలు పై అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్, రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ కె.అనిల్ కుమార్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 18 వేల సమాచార హక్కు చట్టం దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటి పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి పౌర సమాచార అధికారులు సహాయ పౌర సమాచార అధికారులకు అవగాహన కల్పించి అట్టి ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించడానికి క్షేత్రస్థాయిలో సమాచార హక్కు చట్టం కమిషన్ బృందం పర్యటిస్తుందన్నారు.సమాచార అధికారులు, సహాయ సమాచార , ప్రజలను సహృదయంతో వారి అర్జీలను స్వీకరించి నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని, అందుకు సంబంధించి వారి సిబ్బందిని కూడా చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. సమాచార హక్కు చట్టం దుర్వినియోగం చేసే వారి పట్ల కూడా ప్రజా ప్రయోజనాలకు సంబంధించి జాగ్రత్తగా పరిశీలించి, పరిష్కరించాలన్నారు.ప్రపంచంలోనే సమాచార హక్కు చట్టం అమలులో మన తెలంగాణ ఎనిమిదవ స్థానంలో ఉందని, దీని ద్వారా ప్రజలందరికీ మనము పారదర్శకమైన పరిపాలన అందించడం వల్లనే సాధ్యపడిందని తెలిపారు.చట్టంలోని కొన్ని కీలకమైన సెక్షన్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటికి సంబంధించి, గౌరవ హైకోర్టు, సుప్రీంకోర్టు వారి యొక్క తీర్పులను కూడా దృష్టిలో పెట్టుకుని సులువుగా అంశాలను పరిగణలోకి తీసుకొని, ఆర్జీలను పరిష్కరించవచ్చున్నారు.సమాచార హక్కు చట్టం క్లిష్టమైనది కాదని దానిమీద ప్రతినిత్యం శ్రద్ధ వహిస్తూ కొన్ని సెక్షన్ల పట్ల అవగాహన కలిగి ఉంటే దరఖాస్తులన్నీ త్వరగా పరిష్కరించగలమని పేర్కొన్నారు.దరఖాస్తు దారులు చేసుకున్న సమాధానాలను నిర్ణీత గడువులోపు ఇవ్వకపోతే ప్రతిరోజు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగదు జరిమానా విధించడం జరుగుతుందని అందువలన అధికారులు జాగ్రత్తగా వహించి నిర్ణీత కాల వ్యవధిలో ఆర్జీలను పరిష్కరించాలని సూచనలు చేశారు. అధికారులు, సమాచార కమిషనర్లు ప్రజలకు జవాబుదారీగా ఉంటారని అందువలన విధుల పట్ల అలసత్వం వహించరాదని, గౌరవ కమిషన్ కమిషనర్లు నిర్దేశించారు. జిల్లా వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం దరఖాస్తుల పరిష్కారంలో అన్ని విభాగాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు సూచించారు. అనంతరం సమాచార కమిషన్ ముందుకు వచ్చిన జిల్లాకు సంబంధించి (12) శాఖలు, (115) అప్పీలు నలుగురు కమిషనర్లు ప్రత్యేకంగా అప్పిల్లను పరిష్కరించారు. అధికారులు అప్పిల్లకు సంబంధించిన దస్త్రాలను రాష్ట్ర సమాచార కమిషన్ ముందు సమర్పించి వారి వాదనలను వినిపించారు. తద్వారా అప్పీల్లన్నీ పరిష్కరించారు.






## గణనాథుడు సన్నిధిలో ఎమ్మెల్యే నాయిని ప్రత్యేక పూజలు

హనుమకొండ టౌన్, ఆగస్టు 30, మేజర్ న్యూస్ సూర్య: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నగరంలోని 58 వ డివిజన్ స్నేహ నగర్,59 వ డివిజన్ ఇందిరా నగర్,63 వ డివిజన్ రహమత్ నగర్,సోమిడి లలో గల వినాయక మండపాలలో గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుడి ఆరాధనతో ప్రతి ఇంట సంతోషం, ఐశ్వర్యం, అభివృద్ధి నిండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పండుగ మనలో భక్తి, శక్తి మాత్రమే కాక ఐకమత్యం,





స్నేహభావాన్ని పెంపొందిస్తుందన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా మట్టి గణపతులను ప్రతిష్టించడం ఆనంద దాయకం. యువత పూజలతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో వరంగల్ పశ్చిమ నగరం మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలందరికీ పూజ ఫలితం కలగాలని ఆయన కోరుకున్నారు.పూజ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50శాతం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

### వ్యవసాయ శాఖ అధికారి కుమార్ యాదవ్



తాడ్వాయి ఆగస్టు30మేజర్ న్యూస్ సూర్య : వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.2025 – 26 సంవత్సరానికి గాను మహిళ ,చిన్న సన్నకారు( 5 ఎకరాల లోపు భూమి ఉన్న )రైతులకు 50 శాతం సబ్సిడీ బ్యాటరీ పంపులు,పవర్ ఆపరేటర్ స్ప్రేయర్, రోటవేటర్స్, కల్టివేటర్, బ్రష్ కట్టర్, అందుబాటులో ఉన్నట్టు వెల్లడించారు.దరఖాస్తు చేసుకోవడానికి అప్లికేషన్ ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు జిరాక్స్ ,ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్‌తో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత సంబంధిత పరికరం సరఫరా చేసే కంపెనీ పేరున డీడీ తీయాల్సి ఉంటుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.







## ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే

# ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే నిర్మాణం ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 30 (మేజర్ న్యూస్): ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శనివారం వెంకటపూర్ మండలం లోని లక్ష్మిదేవిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే నిర్మించుకుంటేనే 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంకు అర్హులు అవుతారని తెలిపారు. నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామం



లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరి అయి నిర్మాణ పనులు ప్రారంభించనీ లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే నిర్మాణం ప్రారంభించాలనీ సూచించారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్సహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లాను అగ్రగామిగా ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియ జేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం అడవి రంగాపూర్ ఎర్రకుంట చెరువు మత్తడి క్రింద నున్న రోడ్డు కాజువే భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహానికి తెగి పోయి నందున తాత్కాలిక మరమ్మతు లను కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ నారాయణ, డిఈ రవీందర్ రెడ్డి, ఎంపిడిఓ రాజు, పంచాయితి కార్యదర్శులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

### పదవ తరగతి లో ఉత్తమ మార్కులు పొందాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





లింగాల ఘనపూర్, ఆగస్టు 30, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థి దశ చాలా కీలకమైనదని ఇప్పుడు ఎంత కష్ట పడితే అంత మంచి భవిష్యత్ ఉంటుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల లోని జడ్పీ హై స్కూల్ ని కలెక్టర్ ఆకస్మికం గా సందర్శించారు ముందుగా ఉపాధ్యాయుల హాజరు ను పరిశీలించి అనంతరం పదవ తరగతి ప్రి ప్రైమరి విద్యార్థుల తో కలెక్టర్ మాట్లాడారు. ప్రి ప్రైమరీ తరగతి లోకి వెళ్లిన కలెక్టర్ బోర్డు మీద ఉన్న పదాల ను విద్యార్థులకు భోదించి వారితో చదివించారు. వారి అభ్యాసన సామర్థ్యలను పరిశీలించారు.ఏ రోజూ పాఠాన్ని ఆరోజు పూర్తి గా వచ్చేంత వరకు. నేర్చుకోవాలని, విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు మెరుగయ్యే విధంగా ఉపాధ్యాయుల భోదన ఉండాలని తెలిపారు.అనంతరం పదవ తరగతిలోకి కలెక్టర్ వెళ్లి వారి ఎలా చదువుతున్నారు, వీక్ గా ఉన్న సబ్జెక్ట్ ల మీద ఎలా ఫోకస్ పెడుతున్నారు అని అడిగి తెలుసుకున్నారుబాగా చద వాలని, ఇప్పటి నుండే ఒక ప్రణాళిక పెట్టుకుంటే గాని ఫైనల్ పరీక్ష ల్లో మంచి మార్కులు వస్తాయన్నారు. అలాగే భోజనం బాగుంటుందా, మెనూ ప్రకారం పెడుతున్నారా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






### వృద్ధులు, దివ్యాంగుల సమస్యలను

# సత్వరంగా పరిష్కరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఆగస్టు 30, మేజర్ న్యూస్ సూర్య: వృద్ధులు, దివ్యాంగులు ప్రత్యేక ప్రజావాణిలో అందించిన దరఖాస్తుల ను సంబంధిత అధికారులు సత్వరంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వయోవృద్ధులు, దివ్యాంగులకు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని వృద్ధులు, దివ్యాంగుల నుంచి పలు దరఖాస్తులు స్వీకరించారు. అర్జీదారులు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని అన్నారు. గత నెల ప్రజావాణి సందర్భంగా వచ్చిన సమస్యల పరిష్కారంపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, పెండింగ్ దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# డాక్టర్లు సమయపాలన పాటించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్య ఆరోగ్య సేవలపై సమీక్ష

వరంగల్ ,ఆగస్టు 30, మేజర్ న్యూస్ సూర్య: డాక్టర్లు సమయపాలన పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం వరంగల్ జిల్లాలోనీ ప్రభుత్వ ఆసుపత్రులు సీకేఎం , ఎంజీఎం వరంగల్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సంపేట, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, సూపరింటెండెంట్ , ఆర్ ఎం ఓ లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టరేట్ చాంబర్లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవలు తెలుసుకొని వాటిలో ఉన్న సమస్యలను అధిగమించడానికి పరిష్కార మార్గాలను తెలిపారు. సికేఎం ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవల్లో అంతరాయాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రేడియాలజిస్ట్, మత్తు డాక్టర్లు కొరత ఉండటం వలన సేవలు అందించడానికి అంతరాయం జరుగుతున్నది అందువలన వెంటనే స్పందించి ఎంజిఎం నుండి రేడియాలజిస్టును, మత్తు డాక్టర్లను డిప్యూటేషన్ పైన సీకేఎం లో పనిచేయడానికి ఆదేశాలు జారీ చేశారు. ఎంజీఎం ఆసుపత్రికి రెగ్యులర్ సూపరింటెండెంట్ ఏర్పాటుకు డీఎంఈ హైదరాబాద్ వారి తో మాట్లాడి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇందులో పని చేసే డాక్టర్లు సమయపాలన పాటించాలని, ప్రతి రోజు డాక్టర్ల పేర్లు ,డిపార్ట్మెంట్ ,సెల్ నెంబర్ డిస్ప్లే చేయాలని ఆదేశించినారు. ఎవరైనా సమయపాలన పాటించకుంటే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు .ఎంజీఎం లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉన్నందున ఇన్ఫ్రాస్ట్రక్చర్ కొరకు మంత్రులను లేదా డిఎంఈని సంప్రదించి తగిన సదుపాయాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. ప్రజలు వారి ఆరోగ్య అవసరాల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చినప్పుడు



వారికి తగిన వైద్య సేవలు అందించాలని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది సమన్వయముతో పనిచేసి సమయపాలన పాటించి ఉన్నతమైన సేవలు అందించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగులు కార్యస్థానంలో ఉంటూ సమయపాలన పాటించి సేవలందించాలని, ఎవరైనా నిర్లక్ష్యం చేసినట్లయితే వారి పైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఎంజీఎం సూపరింటెండెంట్ కిషోర్, డిప్యూటీ డాక్టర్ మురళి , సీకేఎం హాస్పిటల్ ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ ఆర్ ఎం ఓ డాక్టర్ మురళి , ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సంపేట సూపర్డెంట్ డాక్టర్ కిషన్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహనదాస్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల శాంతి భద్రతే.. పోలీస్ శాఖ ధ్యేయం

జిల్లా ఎస్పీ శబరిష్ ముందు లొంగిపోయిన ఏడుగురు మావోయిస్టులు

లొంగిపోయిన మావోయిస్టులో ఏరియా కమిటీ కమాండర్

లొంగిపోయిన వారికి తాత్కాలిక రివార్డు అందజేసిన ఎస్పీ

జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోలకు ఎస్పీ శబరిష్ హితవు

ఫలితాన్ని ఇస్తున్న పోరు కన్న ఊరు మిన్న ..

మన ఊరికి తిరిగి రండి కార్యక్రమం



ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 30 (మేజర్ న్యూస్) : ప్రజల శాంతియుతే పోలీస్ శాఖ ధ్యేయం అని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శనివారం చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన ఏడుగురు మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ఏరియా కమిటీ కమాండర్ తో పాటు పార్టీ దళ సభ్యులు, జననాట్యమండలి సభ్యులు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు ఎస్పీ ఒక్కొక్కరికి 25 వేల రూపాయల రివార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం మావోయిజం క్షీణ దశకు చేరుకుందని, ఆదివాసుల నుండి సాధారణ ప్రజల వరకు ఎవరు మావోయిస్టులకు సహకరించడం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం, ప్రజాస్వామ్యం శాంతియుత మార్గంతోనే అభివృద్ధి సాధ్యమని ఇకనైనా



మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని, లొంగిపోయిన మావోయిస్టులకు పోలీస్ శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ వివరించారు. కాగా పోరు కన్న ఊరు మిన్న.. మన ఊరికి తిరిగి రండి అనే నినాదంతో పోలీస్ శాఖ చేపట్టిన విస్తృత ప్రచారం ములుగు జిల్లా వ్యాప్తంగా పెద్ద స్థాయిలో ఫలితాన్ని అందించింది. ఈ మేరకు ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా జనవరి నుండి పలు హోదాలో పనిచేస్తున్న 80 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోవడం ఈ నినాదానికి నిదర్శనంగా నిలుస్తోంది. కాగా ఆదివాసులు భయంతో గాని, అవసరంతో కానీ మావోయిస్టులకు సహకరించవద్దని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, ములుగు డిఎస్పి ఎన్ రవీందర్, వెంకటాపురం సిఐ రమేష్, ఎస్ఐలు తిరుపతిరావు, రాజ్ కుమార్, వెంకటేష్ లు పాల్గొన్నారు.





# ప్రీ ప్రైమరీ విద్యా విధానాన్ని పటిష్టపరిచేందుకే కేసిసిఇడే

## మహాదేవపూర్ సిడిపీఓ రాధిక

కాటారం ,ఆగస్టు 30, మేజర్ సూర్య న్యూస్: ప్రి ప్రైమరీ విద్య విధానాన్ని పటిష్ట పరచడానికే ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రారంభ బాల్య సంరక్షణ, విద్యా విధానాన్ని (కే సిసిఇడే) నిర్వహించడం జరుగుతుందని మహాదేవపూర్ సిడిపిఓ రాధిక పేర్కొన్నారు. శనివారం కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ లోని దేవరాంపల్లి, ఒడిపిలవంచ, అల్లీపూర్ అంగన్వాడీ సెంటర్లలో ప్రారంభ బాల్య సంరక్షణ, విద్యా విధానం నిర్వహించగా సిడిపిఓ రాధిక హాజరైనారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాధిక మాట్లాడుతూ ప్రీ-ప్రైమరీ విద్య విధానం పటిష్ఠ పరచడానికి ప్రతి అంగన్వాడీ సెంటర్ లో ప్రతి నెల నాల్గవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం అయ్యేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ప్రతి నెల జరుపే కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రీ-స్కూల్ పిల్లల రోజువారి కార్యక్రమంలో భాగంగా పిల్లలకి నేర్పించే విద్యా విధానాన్ని తల్లిదండ్రులకు తెలియపరిచారు. అలాగే ప్రీ-స్కూల్ పిల్లల ఆక్టివిటీస్ను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి సూపర్ వైజర్ వీణ, అంగన్వాడీ లాభోక్తులు, ప్రీ-స్కూల్ పిల్లల తల్లిదండ్రులు, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు కమలాదేవి, ముస్కుల శ్రీలతారెడ్డి, వి మణిమాల, రజిత పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి డీజే లకు అనుమతి లేదు

## డీజే యజమానులతో పస్రా సిఐ దయాకర్ ప్రత్యేక సమావేశం

## నిబంధనలు పాటించాలని సూచన



గోవిందరావుపేట, ఆగస్టు 30 (మేజర్ న్యూస్ సూర్య): ఈనెల 27న ప్రారంభమైన వినాయక చవితి పండుగను చివరి రోజున నిమజ్జనం చేసే సమయంలో ఎలాంటి డీజే కానీ సౌండ్ బాక్స్ లు గాని పెట్టరాదని పస్రా సిఐ పత్తిపాక దయాకర్ తెలిపారు. మండలంలోని పసర పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం డీజే సౌండ్ బాక్సుల యజమానులతో సీఐ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గణేశుని నిమజ్జనానికి తీసుకెళ్లే సమయంలో భక్తిశ్రద్ధలతో తీసుకెళ్లాలని, డీజే లు, సౌండ్ బాక్సులు పాటలు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించరాదని తెలిపారు. గోవిందరావుపేట, తాడ్వాయి మండలంలోని డీజే ఓనర్లను పిలిచి వారికి తగు సూచనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. ఎవరైనా నిమజ్జనం రోజు డీజే లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పస్రా ఎస్సు అచ్చ కమలాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తిదాయకం

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 30, మేజర్ న్యూస్ (సూర్య): నిజాయితీగా సేవలందించిన పోలీసుల సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన పదవి విరమణ కార్యక్రమంలో విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందిన ఎస్సైలు ఎం సంజీవరెడ్డి, డి నాగేశ్వరరావు లను ఘనంగా సత్కరించారు. శాలువా, పులమాలలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది ఎన్నో త్యాగాలు, కష్టసుఖాలతో కూడుకున్నది. కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల భద్రత కోసం సేవలందించడం గొప్ప విషయం అని అన్నారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ ఒక సహజమైన ప్రక్రియ అని గుర్తుచేశారు.పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, కుటుంబ సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, ఆర్ఐలు అనిల్ కుమార్,నాగేశ్వర్ రావు, సోములు ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో రోజు పూజలు అందుకున్న గల్లి విఘ్నేశ్వరుడు



వెంకటాపురంనూగూరు ఆగస్టు 30సూర్యమేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాత్ర పురం గ్రామంలో గల్లీ గణేష్ నాలుగో రోజు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అంగరంగ వైభవంగా కాలం రాంబాబు దంపతుతొ గల్లీ గణేష్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం తీర్థ ప్రసాదాలు భక్తుల స్వీకరించడం జరిగింది పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి




### విద్యార్థులకు విద్యాపరంగా అన్ని వసతులు కల్పించాం

### విద్యా శాఖ అధికారులు పాఠశాలల నిర్వహణపై దృష్టి పెట్టాలి

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఆగస్టు 30 మేజర్ న్యూస్: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఆదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శనివారం జనగామ రూరల్ మండలం లోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యా శాఖ అధికారి పింకేష్ కుమార్ జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ





చేశారు.స్కూల్ రికారడ్స్ పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల నమోదు ను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో పర్యవేక్షిస్తూ పాఠశాల ఆవరణ, వంటగది లను సందర్శించి పరిశుభ్రతను పరిశీలించారు. వృధా సామాగ్రిని తొలగించాలని ఆదేశించారు. తరగతి గదులను పరిశీలించారు. పిల్లల సదుపాయాలలో ఏమైన ఇబ్బంది ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ మెటీరియల్, స్పోరట్స్ రూమ్, లైబ్రరీ బుక్స్ షెల్ఫ్ మొదలైనవి పరిశీలించారు. ఆర్వోప్లాంట్ సక్రమంగా పంచేస్తుందా అని అడిగి తెలుసు కున్నారు. పాఠశాల విద్యార్థులకు అందజేస్తున్న యూనిఫారాలు, నోట్బుక్స్, పాఠ్యపుస్తకాలపై దృష్టి పెట్టాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారులు, ఎంపిడిఓ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురం గ్రామం వద్ద 20 టేకు దిమ్మలు పట్టివేత

### 8 లక్షల విలువైన టేకు కలప పట్టివేత

వెంకటాపురంనూగూరు, ఆగస్టు , 30 సూర్య మెజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం ఫారెస్ట్ డివిజన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను అటవీ అధికారులు పట్టుకోవడం జరిగింది. శుక్రవారం రాత్రి నమ్మదగిన సమాచారం మేరకు రామచంద్ర పురం గ్రామం వద్ద ఐచర్ వ్యాన్ను అటవీ సిబ్బంది ఆపి తనిఖీ చేశారు. వాహనంలో 20 టేకు దిమ్మలు





దొరకడం జరిగింది. వాటి విలువ సుమారు రూ.8 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. స్వాధీనం చేసుకున్న టేకు దిమ్మలు, వాహనాన్ని వెంకటాపురం ఫారెస్ట్ కార్యాలయానికి తరలించడం జరిగింది . ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ధ్వాలియా తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి, చేయడం జరుగుతుంది ఈ దాడిలో రామచంద్రపురం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వంటకాల శ్రీనివాసరావు, వెంకటాపురం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ దేవా, బీట్ ఆఫీసర్ లక్ష్మణ్ దాస్, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయండి



### నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ తో కలిసి నగర పరిధిలో పలు నిమజ్జన ప్రాంతాల పరిశీలన

వరంగల్ టౌన్, ఆగస్టు 30, మేజర్ న్యూస్ సూర్య: నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా పరిధి లోని బెస్తం చెరువు, ఉర్సు చెరువు, బంధం చెరువు ప్రాంతాల్లో నిమజ్జన ఏర్పాట్లను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా బల్దియా తరపున అన్ని ఏర్పాట్లు చేయాలని ట్రాష్ కలెక్టర్ యంత్రం ద్వారా చెరువుల్లో కొనసాగుతున్న పూడిక తీత ,గుర్రపు డెక్క తొలగింపు పనులను ఇరువురు పరిశీలించారు. ఇరిగేషన్ వారి సహకారం తో పగడ్బందీ గా ఏర్పాట్లు చేయాలని అన్నారు. బల్దియా ద్వారా రహదారులపై గ్రావెల్, తగినంత లైటింగ్, శానిటేషన్ లో భాగం గా ఎప్పటికపుడు నిమజ్జన పరిసరాలు శుభ్రం గా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, అరుణ విక్టర్, మరుపల్ల రవి ,మానస



రాంప్రసాద్, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఇరిగేషన్ ఈ ఈ శంకర్ బల్దియా ఈ ఈ లు సంతోష్, బాబు మాధవి లత ,డి ఈ లు రవికిరణ్, సతీష్, రాగి శ్రీకాంత్, ఇరిగేషన్ డి ఈ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

గణపురం ఆగస్టు 30 మేజర్ న్యూస్ సూర్య :వినాయక చతుర్థి నవరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని కార్పెంటర్ కాలనీలో యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గణపతి వద్ద పూజా కార్యక్రమాలను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎల్ భాస్కర్ భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, బి ఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, బైరగాని కుమారస్వామి గౌడ్ తదితరులు ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యులు, నాగపురి శ్రీనివాస్ గౌడ్, రాతు కిషోర్, తోట నవీన్ కుమార్ ,కొయ్యల గౌతమ్ గౌడ్, బాలాజీ నవీన్, నాగరాజు, గొర్రె ఎల్లన్న, పెద్ది ప్రశాంత్ కాంబత్తుల ప్రభాకర్ యువసేన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# చిరతపల్లి 2గిరిజన బాలికల వసతి గృహం నందు వైద్య శిబిరం



వెంకటాపురంనూగూరు ఆగస్టు 30 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు సబ్ సెంటర్ పరిధిలో గల చిరతపల్లి టుగిరిజన బాలికల వసతి గృహం నందు అధికారుల ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వర్తించడం జరిగింది శిబిరంలో పరీక్షించుకున్న ఒక్కరికి జ్వరం రక్తపూత సేకరణఆర్డిటి నిర్ధారణ పరీక్షలు చెయ్యటం జరిగింది విద్యార్థులకు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉతికిన ఎండిన తర్వాత దుస్తులు ధరించాలని తెలియ పరచడం జరిగింది. కాచి చల్లార్చి నీళ్లు తాగాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు పరీక్షలు చేసి దగ్గు జలుబు ఉన్నవారికి మందులు వసతి గృహం ఏఎన్ఎం సరస్వతి కి మందులు అందజేయడం జరిగింది వంటశాలను సందర్శించడం సరుకులు భద్రపరిచే గదిని సందర్శించడం జరిగింది విద్యార్థులు భోజనం తినే ముందు సబ్బుతో చేతులు కడుక్కొని ఆహారం తీసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆసీస్ ఎంఎల్ హెచ్ ఎస్ స్వరూప ఏఎన్ఎం సరస్వతి ఎండి హాస్టల్ వార్డెన్ ఉషా సుజన్ కుమార్. టీచర్స్ ఆశ వర్కర్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.







# వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు త్వరితంగా చేపట్టండి

## గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ టౌన్, ఆగస్టు 30, మేజర్ న్యూస్ సూర్య: వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులను త్వరితంగా మరమ్మత్తులు చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో మేయర్ సమావేశమై వర్షాకాలం సమయంలో ఉత్పన్నమయ్యే సమస్యలను తొలగించడానికి పలు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల గ్రేటర్ వరంగల్ నగర వ్యాప్తంగా ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులలో ఏర్పడ్డ గుంతలను మరమ్మతులు చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాలలో వరద నీళ్లు నిలువ ఉండకుండా మొరం వేసి సమాంతరంగా చేయాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వారి సౌకర్యార్థం వర్షాలు వచ్చిన తర్వాత రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా తొలగించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల వనరులను బలోపేతం చేయడం, పారిశుద్ధ్య ఏర్పాట్లను మెరుగుపరచడం తదితర చర్యలను చేపట్టాలని మేయర్ కోరారు. వర్షాకాలం దృష్ట్యా సరఫరా చేసే నీరు కలుషితం కాకుండా ఫిల్టర్ బెడ్ల వద్ద నిత్యం పరవేక్షిస్తూ అవసరమైన చోట వాళ్లు మార్చాలని మేయర్ తెలిపారు. వర్షాల వద్ద దెబ్బతిన్న సెంట్రల్ మేడేన్లను మరమ్మతులు చేయాలన్నారు. సమావేశంలో ఎస్ ఈ మహేందర్, ఈ ఈలు రవికుమార్, సంతోష్ బాబు, డి ఈ లు రవి కిరణ్, సారంగం, సతీష్ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం రాత్రి దామరవంచ గ్రామంలో ని గిరిజన బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ



గూడూరు ఆగస్టు 30 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు శనివారం రోజు రాత్రి మండలం లోని దామరవంచ గ్రామంలోని గిరిజన బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు ఇందులో భాగంగా వసతి గృహంలోనీ డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, మరుగుదొడ్లు, తరగతి గదులు, స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించారు, స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో స్వయంగా మాట్లాడి వారి యొక్క విద్యాసామర్థ్యాలను పరిశీలించారు, ప్రభుత్వం అందిస్తున్న నూతన డిజిటల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతుల ద్వారా పిల్లల మేధస్సును వెలికితీయడానికి ఉపాధ్యాయులు పక్కాగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు, ప్రతీ సబ్జెక్టుల వారిగా బోధనలు అందించాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను సేకరించి వారికి అవసరం ఉన్న వైద్య సేవలు అందించాలన్నారు, టైం టేబుల్ ప్రకారం తరగతులు, పరీక్షలు నిర్వహించాలని, డైట్ మెనో పక్కాగా అమలు చేయాలని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, పరిసరాలను నిత్యం సానిటేషన్ నిర్వహించాలన్నారు, ప్రస్తుతం వానకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, మానసిక ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలన్నారు, విద్యా తో పాటు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారులు తమ పర్యటన షెడ్యూల్లో వసతి గృహాలలో తనిఖీలు చేయాలనిఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు, నిత్యం వసతి గృహంలో ఏఎన్ఎం అందుబాటులో ఉండాలని సూచించారు,





# విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 30 మేజర్ న్యూస్ సూర్య: పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో , ఎస్. ఐలు యాకుబ్ మొహినూద్దీన్, మహమ్మద్ అలీ, రాధే శ్యామ్ శర్మ, యాదగిరి, నందమ చారి, ఏ.ఎస్. ఐలు జీలాని, సురేందర్, హెడ్ కానిస్టేబుళ్ళు ముత్తయ్య, యాకుబ్ పాషా, శ్రీనివాస్ ఉన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు అదర్శంగా నిలుస్తుందని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని అన్నారు. మీరు అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, శ్రీనివాస్, ఏసీపీ సురేంద్ర,ఆర్. ఐలు సతీష్,స్పర్జన్ రాజ్,శ్రీనివాస్, శ్రీధర్ చంద్రశేఖర్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






## పోలీస్ జాగిలాని కి పదవీ విరమణ కార్యక్రమం

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో 12 వసంతాలు సేవలందించిన పోలీస్ జాగిలం బ్రోనో కు పోలీస్ అధికారులు పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్ఘ కాలంగా సేవలందించిన బ్రోనో ను ఘనంగా సత్కరించారు. ట్రాకర్ జాగిలంగా గుర్తించబడిన బ్రోనో పోలీస్ శాఖలో చేరిన నాటి నుండి 15 కేసులు నిందితులను గుర్తించడంతో పాటు జాతీయ పోలీస్ డ్యూటీ మీట్లలో బ్రోనో పలు పతకాలను సాధించింది. ప్రస్తుతం దీని శిక్షకుడిగా ఏ. హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ వ్యవహారించారు.

# జిల్లాలలో యూరియా కొరత లేకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నేతలు



ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 30 (మేజర్ న్యూస్): జిల్లాలలో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యూరియా కొరత లేకుండా చూడాలని ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ ను కలిసి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు శనివారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు జిల్లాలలో గత మూడు నెలల నుంచి యూరియా కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో యూరియా అత్యవసరం ఉన్నందున రైతులు జిల్లాలలో ఫర్టిలైజర్స్ సొసైటీలలో తిరిగినా కూడా యూరియా దొరకడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని ఆమె తెలిపారు. రైతులు యూరియా కోసం క్యూలైన్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, క్యూలైన్లు కట్టినా కూడా యూరియా దొరకడం లేదని ఆమె అన్నారు. రైతుల ఇబ్బందుల గురించి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి జిల్లా కలెక్టర్ కి వివరించారు. రైతుల కు ఇబ్బందులు రాకుండా చూడాలని ఆమె కలెక్టర్ ని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ రైతులు యూరియా బస్తాల కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు లైన్లో నిలబడి పరిస్థితి ఏర్పడిందని, అయినా కూడా యూరియా బస్తాలు దొరకడం లేదని రైతులు వాపోతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రైతులకు యూరియా బస్తాలు అందించాలని ఆయన జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు నానో ఎరువులు

## వాడండి పర్యావరణాన్ని కాపాడండి

## రైతులకు అవగాహన కల్పిస్తున్న: మండల వ్యవసాయ అధికారి శ్రీజ



మల్హర్, ఆగష్టు 30 మేజర్ న్యూస్ సూర్య :నానో ఎరువులు అనేవి ఆధునిక వ్యవసాయ రంగంలో ఒక విప్లవాత్మక ఆవిష్కరణ అని ఇవి సాంప్రదాయ ఎరువుల మాదిరిగా కాకుండా, నానో టెక్నాలజీ ఆధారంగా తయారవుతాయని వాటి వాడకం వల్ల నేరుగా పంటనిచ్చే మొక్కలు గ్రహిస్తాయని అన్నారు. దీనివల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చుని మల్హర్ రావు మండల వ్యవసాయ శాఖ అధికారి బొల్లపెల్లి శ్రీజ అన్నారు. శనివారం మండలం లోని కొయ్యూరు గ్రామంలో రైతులకు నానో ఎరువుల వాడకం పై , వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు.ఈ ఎరువులను సాధారణంగా ద్రవ రూపంలో తయారు చేసి, పంట ఆకులపై పిచికారీ చేయాలని తెలిపారు. ఒక లీటర్ నీటికి మూడు నుంచి నాలుగు మిల్లీలీటర్ల నానో యూరియాను వాడి పిచికారి చేసుకోవాలన్నారు.నానో యూరియా, నానో డిఏపీల ఉపయోగాల గురించి తెలుపుతూ పోషకాల వినియోగ సామర్థ్యం పెరుగుతుందని,సాంప్రదాయ యూరియా, డిఏపీలు వాడినప్పుడు, అందులో పోషకాలు చాలా వరకు భూమిలో వృధా అవుతాయి కానీ నానో ఎరువుల కణాలు చాలా చిన్నవిగా ఉండటం వల్ల, అవి మొక్కల ఆకుల ద్వారా సులభంగా గ్రహించబడతాయి.రైతులు అధిక లాభాలు పొందుతూ, పర్యావరణాన్ని కాపాడాలని పేర్కొన్నారు.



# స్థానిక ఎన్నికలపై వివిధ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓ సమీక్ష సమావేశం

కాటారం, ఆగస్టు 30, మేజర్ సూర్య న్యూస్: స్తానిక ఎన్నికలపై ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అడ్డూరి బాబు అధ్యక్షతన స్థానిక ఎలక్షన్ల నిర్వహణ పైన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో అడ్డూరి బాబు పేర్కొన్నారు. సందర్భంగా అన్ని పార్టీల నాయకుల తోటి స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించి నాయకుల యొక్క అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఎన్నికలు సజావుగా జరగడానికి అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షులు వేమునురి ప్రభాకర్ రెడ్డి ,బిజెపి నాయకులు బండం మల్లారెడ్డి ,బిఎస్పి మంథని నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాజబాబు ,సిపియం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ ,డిస్పి నుండి చిట్యాల శ్రీనివాస్ ,కొర్రల శ్యాం ,ఎంపీఓ పిల్లి వీరస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.



# జేఈఈ మెయిన్స్ విద్యార్థినికి ఆర్థిక సహాయం

## ముప్పనపల్లి సహాయ నిధి దాతల సహాయం మరువలేనిధి..ఎస్ ఐ వెంకటేష్

కన్నాయిగూడెం, ఆగస్టు 30(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి ప్రమీల,క్రీ.శే. కుమ్మరి తిరుపతి యొక్క పెద్ద కుమార్తె,కుమ్మరి జగదీశ్వరి ఇటీవలే విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హర్యానాలో సీటు సంపాదించడం జరిగింది. హర్యానా లో చదవడానికి సంవత్సరానికి 1లక్ష రూపాయలు ఖర్చులకు కావాలి. తండ్రి లేని జగదీశ్వరి చదువు ఖర్చులకు కొంత సహాయం చేయగలరని తల్లి వేడుకోగాముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో దాతల సహాయంతో శనివారం రోజున 10వేల రూపాయలను స్థానిక ఎస్ఐ వెంకటేష్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు, ముప్పనపల్లి సహాయ నిధి అధ్యక్షులు అబ్బు సతీష్, సభ్యులు తిప్పనపల్లి విజయ్, నామని రాజేష్, ఎగ్గడి వెంకటేశ్వర్లు,ఆంధ్రప్రభ రిపోర్టర్ సునార్కని సురేందర్,కుమ్మరి రవి తదితరులు పాల్గొన్నారు.

# పులి దాడిలో మృతి చెందిన లేగ దూడకు పరిహారం అందజేత



మల్హార్, ఆగష్టు 30 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం ఎడ్లపల్లి గ్రామానికి చెందిన గుర్రం రాజయ్య కు చెందిన లేగ దూడ ఇదే సంవత్సరం జూన్ 20న బొగ్గుల వాగు సమీప అటవీ ప్రాంతంలో పులి దాడిలో చనిపోగా అటవీశాఖ అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కొయ్యూరు అటవీ అధికారులు పంపగా భూపాలపల్లి ఎఫ్ డి ఓ అప్పలకొండ ఆధ్వర్యంలో మంజూరైన రూ 30 వేల రూపాయల పరిహారం చెక్కును శనివారం కొయ్యూరు రేంజ్ అధికారి జి రాజేశ్వరరావు, సెక్షన్ అధికారి ఎంఏ ఇంతియాజ్, బీట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు లేగ దూడ యజమాని గుర్రం రాజయ్య కు అందజేశారు.

# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎం.ఈ.ఓ



గీసుగొండ ఆగస్ట్ 30 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను గీసుగొండ మండల విద్యాశాఖాధికారి యాప సాంబయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను,పరి సరాలను,విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని,మొబైల్ వాడకం తగ్గించాలని సూచించారు.ఇటీవల బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయులు వెంటనే ముఖ ఆధారిత హాజరు యాప్ రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.ఎఫ్.ఏ1లో పలితాలు, యూనిఫామ్ టెక్స్ బుక్స్,నోట్ బుక్స్,వర్క్ బుక్స్,వివరాలను వెంటనే ఎడ్యుకేషన్ యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు.కార్యక్రమంలో హెచ్ఎం లు రాజేందర్,సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్వేతార్కలో ప్రారంభమైన ఏకాహం



## 24 గంటల పాటు గణపతి నామస్మరణ

వరంగల్ లీగల్ :ఆగస్టు 30: మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దివ్య క్షేత్రంలో గణపతి నవరాత్రి ఉత్సవ, కల్యాణోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం గొలనకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాంత్రిక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో దేవాలయంలో





స్వామివారి ఏకాహం ప్రారంభం కాగా 24 గంటల పాటుగా ఓం గం గణపతియే నమః అని గణపతి నామస్మరణ బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ శర్మ నిర్వహణలో ఏకాహం కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు దేవులపల్లి సదానందం,కమటల భాస్కరరావు, క్రాంతి, రాజేష్, కళ్యాణి శర్మ తదితరులు హాజరయ్యారు.



## క్రమశిక్షణతో కష్టపడితే అత్యుత్తమైన ఫలితాలు సాధిస్తారు

జఫర్ గడ్, ఆగస్టు 30 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో శ్రద్ధాసక్తులతో కష్టపడి చదివితేనే అత్యుత్తమ ఫలితాలు సాధిస్తారని హిమ్మత్ నగర్ గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యార నీలమ్మ సోమిరెడ్డి అన్నారు. శనివారం మండలం లోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో జరిగిన పాఠశాల ఎస్సెస్సి స్కూల్ టాపర్, బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన ఎర్ర అర్చన కు పాఠశాల పక్షాన ఏర్పాటు చేసిన సన్మానసభకు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన నీలమ్మ మాట్లాడుతూ అర్చన ను స్ఫూర్తిగా తీసుకుని వచ్చే ఏడాది ఎక్కువ మంది విద్యార్థులు బాసరలో సీట్లు సాధించాలని ఆకాంక్షించారు... ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని..ఆ దిశగా విద్యార్థులు ఎక్కువ శ్రమ చేయాలని కోరారు. అనంతరం బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన... టెన్త్ లో 566 మార్కులతో మండలం సెకండ్ టాపర్ గా నిలిచిన ఎర్ర అర్చన కు యార నీలమ్మ 3000 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ 1000 చొప్పున నగదు పురస్కారాన్ని అందించి ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో గువ్వల గూడెం హెచ్ఎం పిట్టల మహేందర్, పసునూరి కవిత, కడారి వసంత, వెంగల జితేందర్, దామెర ఉపేందర్, మోదుగ వనజాత,పారిక మంజుల, భూక్యా వంశీకృష్ణ, దీకొండ మాధవి, ప్రశాంత పాల్గొన్నారు.

# పార్టీని బలోపేతం చేయడమే గ్యానం సారయ్యకు మనమిచ్చే నివాళి

## నాలుగో వర్ధంతి సభలో సిపిఐ (ఎం )

## రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్

వెంకటాపురంనూగూరు ఆగస్టు 30 సూర్య మేజర్ న్యూస్: నిస్వార్థమైన కమ్యూనిస్టు నాయకుడు. కడవరకు ఎర్రజెండా వీడని వ్యక్తి. పేద, పీడిత ప్రజల కోసం దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి గ్యానం సారయ్య పార్టీని మండలంలో బలోపేతం చేయడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఐ(ఎం ) కార్యదర్శివర్గ సభ్యుడు బండారి రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సొసైటీ కార్యాలయం మండపం వద్ద గ్యానం సారయ్య నాలుగవ వర్ధంతిసభ కుమ్మరి శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బండారి రవికుమార్, కృష్ణారెడ్డి మాట్లాడుతూ ... మండలంలో ప్రజలకు, పార్టీలో కార్యకర్తలకు సుపరిచిత్తమైన పేరు గ్యానం సారయ్యది అన్నారు. పెడుత పేద ప్రజల కోసం పోరాడిన వ్యక్తి అని గుర్తు చేశారు.






మండలంలో తొలికాకు కట్ట రేటు, కూలి రేటు, జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి సారయ్య అన్నారు. నిర్బంధాలు, పెత్తందారీ వ్యవస్థకు ఎదురొడ్డి మండలం మండలంలో ఎదుగుదలకు పాటుపడిన వ్యక్తి అన్నారు. ఏజెన్సీలో ఎర్రజెండా ఎగరడం వేయడమే మనము ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముందు జ్ఞానం సారయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, ఎండి దావూద్, కొప్పుల రఘుపతి, వంకా రాములు, మండల కార్యదర్శి గ్యానం వాసు, నాయకులు చారి, మాణిక్యం పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, పాల్గొన్నారు.



# రైతులు అప్రమత్తంగా ఉండాలి

### ఆకుల ద్వారా మొక్కలకు ఎరువులు అందజేయ్యాలి

### డా. ఏ.విజయ్ భాస్కర్... ఏఓ - పి.హరి ప్రసాద్ బాబు

### పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

గీసుగొండ ఆగస్ట్ 30 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం గీసుగొండ మండలంలోని పోతరా జుపల్లి, మచ్చాపూర్,గీసుకొండ ,గంగదేవి పల్లి గ్రామాలలోని పత్తి,వరి, సోయా,పసుపు ఇతర కూరగాయ పంటలను సందర్శించారు.ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త,కోఆర్డినేటర్ డా.ఏ.విజయ భాస్కర్ మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రసం పీల్చేచే పురుగుల నివారణకై ఎకరాకు వేప నూనె (1500 పిపియం) లేదా అసిఫేట్ 300 గ్రా. లేదా ఫ్లనికామైడ్ 50 మి.లీ.,సరిపడా నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.అలాగే మొక్కజొన్న లో కత్తెర పురుగులు ,ఆకు మాడు తెగులు గమనించినట్లు తెలిపారు.కత్తెర పురుగు నివారణకు ఎమమెక్టిన్ బెంజోయేట్ మందు ఎకరాకు 80 గ్రా చొప్పున సుడిలో పడే విధంగా పిచికారి చేసుకోవాలని,అలాగే ఆకుమాడు తెగులు నివారణగా ప్రొపికోనజోల్ అనే మందును ఎకరాకి 200మి.లీ. పిచికారి చేయాలని పేర్కొన్నారు.ఆలస్యంగా వరి సాగు చేసేవారు కలుపు యాజమాన్యం పై జాగ్రత్త వహించాలని సూచించారు.గడ్డి జాతి కలుపు మొక్కల నివారణకు ఫినాక్సి ప్రాప్ ఈథైల్ అనే మందును ఎకరాకి 350 మిల్లీలీటర్ల చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు.అలాగే వెడల్పాటి ఆకు కలుపు,తుంగ నిర్మూలనకై ట్రైఫోమోఈత్ఆక్సీసల్ఫురాన్ ( కౌన్సిల్ ఆక్టివ్)మందును ఎకరానికి 90 గ్రాములు చొప్పున 200 లీటర్ల నీటిలో



పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు.పసుపు పంటలో అధిక వర్షాల సమయంలో దుంప కుళ్ళు,దుంప పుచ్చు ఆశించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు.దుంపకుళ్ళు నివారణకు మొక్క మొదట్లో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకొని,మెటల్ ఆక్సిల్ మరియు మాంకోజెబ్ కలిగిన మందును 2.5 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలని,దుంప పుచ్చు ఆశించకుండా దుంప ఈగ నివారణకు కార్బో ఫ్యూరాన్ 3సిజి గుళికలను ఎకరానా 8 నుంచి 10 కిలోలు ఇసుకలో కలుపుకొని పొలమంతటా జల్లుకోవాలని అన్నారు.అలాగే పొటాష్ లోపం నివారణకు (13- 0- 45) 5 గ్రా లీటరు నీటికి కలుపుకొని ఆకుల పై పిచికారీ చేసుకోవాలన్నారు.అంతకు ముందు కొమ్మలలో జరిగిన ఏరువాక సాగుబడి రైతు అవగాహనా కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు పంటలపై ఆకుల ద్వారా రసాయనిక ఎరువులను పిచికారి చేసి తక్కువ ధరలో ఏ విధమైన నేల,జల, వాయు కాలుష్యం లేకుండా ప్రయోజనం పొందవచ్చని సూచించారు. వరి పొలాల్లో రైతులు కాలిబాటలు తీసుకోవడం ద్వారా గాలి వెలుతురు పంటకు సోకి చీడపీడల బెడద తగ్గుతుందని అవస రమైనప్పు డుస్ప్రేలు చేసుకోవడానికి అవి ఉపయోగపడతాయని అన్నారు. పత్తి వరి పం టల్లో పంటల్లో లింగాకర్షణ బుట్టలు పసుపు రంగులు వినియోగించి పురుగు ఉధృతిని గమనించుకుంటూ కెమికల్ స్ప్రేని సాధ్యమైనంతవరకు తగ్గించుకోవాలన్నారు.ఈ బృందంలో శాస్త్రవేత్తలు డా.రాజ్ కుమార్,డా ఆర్. విశ్వతేజ,వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.





## కోటగుళ్లలో మెడికల్ ఆఫీసర్ నిహారిక పూజలు

గణపురం రూరల్ ఆగస్టు 30 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మండలంలోని సీతారాంపూర్ పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుద్దాల నిహారిక శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# నష్టపరిహారం చెల్లించాలంటూ వనదేవతలకు వినతిపత్రం

### రెండవ పంట నష్టపరిహారం జాతర నిధుల నుంచి చెల్లించాలి

### నష్టపరిహారం కమిటీ నూతన అధ్యక్షుడు ఆలం కృష్ణ డిమాండ్

తాడ్వాయి ఆగస్టు30మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ మహా జాతర ఆదివాసీ సాంప్రదాయాల నడుమ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక లాంఛనా లతో గిరిజన పూజారులు ఘనంగా నిర్వహిస్తారు.ప్రతీ రెండేళ్ళకొకసారి జరిగే ఈ మహా జాతర నిర్వహణకు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తుంది.జాతర నిధులలోనే రెండో పంట నష్టపరిహారం చెల్లించాలని పంట నష్టపరిహారం కమిటీ అధ్యక్షుడు ఆలం కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మేడారంలో ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ వచ్చే జనవరి నెలలో జరగనున్న జాతరకు రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్లు మంజూరు చేసింది.జాతర అభివృద్ధి పనుల కోసమే కాకుండా మేడారం పరిసర గ్రామాలైన ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు, రెడ్డిగూడెం, నార్లపూర్, వెంగళాపూర్ ల రైతులు సుమారు వందల ఎకరాల పంట భూములను





పంటలు వేయకుండా బీడు గా ఉంచడం జరుగుతుందని దీని మూలంగా సుమారు రెండు వేయిల మంది రైతులము నష్టపోతున్నామని ఆవేధన చెందుతున్నారు.జాతర అభివృద్ధి పనులకై కెటాయించిన నిధులతో పాటు రైతులను దృష్టిలో పెట్టుకుని పంటలు వేయని రైతుల సర్వేలు చేపట్టి ఎకరాకు 50 వేయిల రూపాయలు పరిహారం అందించాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు కమిటీ అధ్యక్షులుగా మేడారంకు చెందిన ఆలం కృష్ణ ను ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులు గొంది రమేష్,భుక్య శ్రీను జంగ హనుమంత రెడ్డి, అల్లెం కిరణ్,ప్రధాన కార్యదర్శులు దబ్బ సాంబశివరావు చర్ప చంద్రశేఖర్ మొక్క నరేందర్ ఎల్లబోయిన ముత్తేష్ గౌరవ అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి ,ముఖ్య సలహాదారులు చిడం బాబురావు గొంది శ్రీధర్ సిద్ధబోయిన శివరాజ్ జీడి బాబురావు, సోలం వెంకన్న,పీరీల వెంకన్న, గోపాలపురం సతీష్,నల్లమొక్కలక్ష్మి సమ్మయ్యసంకె ప్రణయ్, ఆలం సమ్మారవు కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.

## విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకే

# బస్సుల ఏర్పాటు

### భూపాలపల్లి సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సింగరేణి పాఠశాలకు నూతన బస్సులను ప్రారంభించిన జిఎం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 30 మేజర్ న్యూస్: విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పాఠశాలలకు వెళ్లేందుకు కోసమే నూతన బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని భూపాలపల్లి సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు స్థానిక కృష్ణ కాలనీ లోని సింగరేణి పాఠశాలకు నూతనంగా ఏర్పాటుచేసిన రెండు నూతన బస్సులను శనివారం ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా







జిఎం మాట్లాడుతూ ఈ స్కూలు బస్సులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం, నూతన బస్సులు తీసుకురావడం జరిగింది అన్నారు. విద్యార్థులకు ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు విద్యార్థులు ఈ బస్సుల ద్వారా త్వరగా పాఠశాలకు చేరుకోవచ్చని అన్నారు. పదవ తరగతిలో గత సంవత్సరం మంచి ర్యాంకులను కైవసం చేసుకున్నారని, నూటికి నూరు శాతం ఉత్తీర్ణులు అయ్యారని, ఈ సంవత్సరం కూడా 10వ తరగతి విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులను సాధించి పాఠశాలకు, సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్, (పాఠశాల కరస్పాండెంట్) కావూరి మారుతి, పాఠశాల ప్రిన్సిపల్, ఝాన్సీ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజం



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 30,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న రుద్రమదేవి ఉద్యోగ విరమణసందర్భంగాపాఠశాల ప్రదానోపాధ్యాయుడు పి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. శనివారంజరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమన్నారు. రుద్రమదేవి తన 39 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో వేలాది విద్యార్థులకు విద్యా బోధన చేసి వారి అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. వారి కృషి ఫలితంగా ఎందరో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వివిధ హోదాలలో స్థిరపడ్డారని ,వారి సేవ భావం, ప్రతిభ,విద్యాబోధన లో వైవిధ్యంతో సహచర ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి రుద్రమదేవిని శాలువాతో సన్మానించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది రుద్రమదేవి సుదర్శన్ దంపతులను శాలువాతో సన్మానించి జ్ఞాపికతో పాటు పట్టువస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి.కార్యక్రమానికి సమన్వయకర్తగా లింగ మూర్తి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఎస్డీఎల్సీ మాజీ డైరెక్టర్ ఎర్రగట్టు స్వామి,వాగ్దేవి విద్యాసంస్థల అధినేత చందుపట్ల దేవేందర్ రెడ్డి,



అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బేతి మంజుల,ఎంఈఓ కొమురయ్య,మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు,పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు గీరెడ్డి ప్రమోద్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రఘు,వివిధ సంఘాల నాయకులు,పూర్వ ప్రధానోపాధ్యాయుడు కౌడ రాజేందర్,ఉపాధ్యాయులు రుద్ర,రంజిత్ కుమార్,రవీందర్,శ్రీనివాస్, శ్రీనివాస్,మురళి ,సలావుద్దీన్, అనసూయ,కృపమ్మ,సోమేశ్వరి,రవి,సువర్ణ,జగదీశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు తెలపండి

### ఎంపీడీవో సుమన్

జఫర్గడ్, ఆగస్టు 30 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 28న గ్రామాలలో ప్రచురించిన ఓటర్ల జాబితాలకు అభ్యంతరాలు తెలిపాలని ఎంపీడీవో సుమన్ రాజకీయ పార్టీలను కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో ఓటర్ల జాబితా ప్రదర్శనపై రాజకీయ పార్టీ నేతలతో సమావేశం మండల అభివృద్ధి అధికారి సుమన్ ఆధ్వర్యంలో మండల స్థాయి రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోకల్ బాడీ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంలో ఓటర్ల జాబితాను అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 28 వ తేదీన ప్రదర్శించామని తెలియజేశారు. ఈ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం పార్టీ నేతలు తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ, ఒక కుటుంబానికి చెందిన ఓటర్ల పేర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో కాకుండా ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలని అభ్యర్థించారు. దాంతో ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగుతుందని పేర్కొన్నారు.సమావేశంలో మండలానికి చెందిన అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఓటింగ్ ప్రక్రియలో తీసుకుంటున్న జాగ్రత్తల గురించి ఎంపీడీఓ వివరించారు. అలాగే, నేతల అభ్యంతరాల పరిష్కారం కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు అందజేశారు.

### 11కేవీ బుద్ధారం ఫీడర్ లో కొత్త బ్రేకర్ ఏర్పాటు



గణపురం,రూరల్ ఆగస్టు 30 మేజర్ న్యూస్ సూర్య: 11 కెవి బుద్ధారం లీడర్ కు నూతనంగా బ్రేకర్ ఏర్పాటు చేసినట్లువిద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్హూర్ నాయక్ శనివారం తెలిపారు. ఈ బ్రేకర్ అమర్చడం వల్ల నగరంపల్లి, బుద్ధారం వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతుందని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్హూర్ నాయక్ తెలిపారు ఆయన చేతుల మీదుగా కొత్త బ్రేకర్ ను ఛార్జ్ చేశారు. వారి వెంట డిఇ పాపి రెడ్డి ఏ డి ఈ ప్రొటెక్షన్ ప్రశాంత్ రెడ్డి ఏఈ వెంకటరమణ సబ్ ఇంజనీర్ రజినీకాంత్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథునికి పూజాకార్యక్రమం



స్టేషన్ ఘనపూర్, మేజర్ న్యూస్ (సూర్య): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి కేంద్రంలోని శ్రీరామ కాలనీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మంటపం వద్ద కమిటీ బాద్యులు శనివారం పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ బాద్యుడు గట్టు(బంగ్లా) శ్రీనివాస్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడుటకు గత మూడు సంవత్సరాలుగా వినాయకుని నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గట్టు అశోక్, ఇల్లందుల రాజు, పులి రమేష్, గట్టు రమేష్, గడ్డం కృష్ణమూర్తి,గట్టు వంశీ,గట్టు తరుణ్,పులి నర్సింహులు,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్1 నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి



**డోర్నకల్ ఆగస్టు30: మేజర్ న్యూస్ (సూర్య)** సిపిఎస్ రద్దు కోరుతూ తెలంగాణ జేపీసీ ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబర్ 1కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎదురుగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గోని జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నామ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు జిల్లాపరిషత్ ముల్కలపల్లి పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ని వెంటనే రద్దు చేయాలన్నారు. రద్దు చేసేవరకు టీజాక్ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రాలతో పాటు హైదరాబాదులో జరిగే నిరసన కార్యక్రమానికి ఉద్యోగులు ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలివెళ్లాలని ఆయన అన్నారు. సెప్టెంబర్ 1 కలెక్టర్ కార్యాలయం ఎదురుగా జరుగు ధర్నాను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటి ఎఫ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సాయిబాబు పూల్ రాజ్ యుటిఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్ శివప్రసాద్ సినీయర్ నాయకులు సీతరామారావు, అజయ్, అమీన్, అరుణ, చంద్రశేఖర్, వెంకన్న తదితరులు పాల్గోన్నారు

## గణనాథుల వద్ద అన్నదానాలు



**భీమదేవరపల్లి, ఆగస్టు 30(మేజర్ న్యూస్ సూర్య):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని ముల్కనూర్ లో కొలువుదీరిన గణేష్ మండపం వద్ద మిత్ర షాప్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్ఐ రాజు పాల్గొని మాట్లాడారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవాటవుతుందన్నారు. గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందని, వినాయక చవితి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ అన్నదానాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వినాయక నిమజ్జన సమయంలో ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తాం

### - పక్కా కాంగ్రెస్ ను స్థానిక ఎన్నికల్లో కనుమరుగు చేస్తాం



**కొడకండ్ల,ఆగస్టు30(మేజర్ న్యూస్ సూర్య)** మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం ఈరోజు కొడకండ్ల మండల నర్సింగాపురం గ్రామంలోప్రచారం ప్రారంభించిన సందర్భంగా ఊరి ప్రజల విశేష స్పందనల నడుము గులాబీ జెండా ఎగరడం పక్కా అని దీమా వ్యక్తం చేసినరు నర్సింగాపురం గ్రామస్తులు.కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కప్పల శ్రీనివాస్, మండల యువజన నాయకులు పనసరాజు, నాయకులు కప్పల రాజాలు, పనస యాకేష్, చిత్తలూరు శ్రీకాంత్, మట్టి అంజయ్య-లక్ష్మి, దండంపెల్లి శివ, పాల్గొన్నారు.

## గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**పాలకుర్తి ఆగస్టు 30, మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతిని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం నంగునూరి మహేష్ మరియు కమిటీ సభ్యుల సహకారంతో మహా అన్న ప్రసాద వితంతరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది. అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని,అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి. అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు గజ్జి సంతోష్ కుమార్,గాదేపాక కిరణ్, నంద్యాల ఉమకర్, గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు గాదేపాక బాబు, ఇరుగు నరసింహ,ఇరుగు విశ్వాస్, ఇరుగు అశోక్, ఇరుగు ఎల్లయ్య, ఎడవెల్లి సంపత్, ఎడవెల్లి ప్రశాంత్, గాదేపాక అభిలాష్, గాదేపాక రాము, గాదేపాక శ్రీధర్, గాదేపాక ప్రశాంత్, దండం పెల్లి మహేందర్, మచ్చ మహేందర్, గుండె రాజు, గుండె రవి, గాదెపాక హరీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాద వితంతర కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపి దాతలను సత్కరించారు.



## ఓటర్ల జాబితా పై

# రాజకీయ పార్టీలతో సమీక్ష



**కమలాపూర్ ఆగస్టు 30 మేజర్ న్యూస్ సూర్య :-** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల వారీగా ఓటర్ల జాబితా ను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఉంచారు. ఓటర్ల జాబితా లో ఏవైనా తప్పులు ఉంటే అభ్యంతరాలను తెలపాలని ఎంపీడీవో గుండె బాబు కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ల జాబితా పై ఎంపీడీవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను రాజకీయ పార్టీల నాయకులు ఎంపీడీవో గుండె బాబు దృష్టికి తీసుకెళ్లారు. ఓటర్ల జాబితాలో మరణించిన వారి పేర్లు, వివాహమై అత్త గారి ఇంటికి వెళ్ళిన వారి పేర్లు, ఓటర్ల జాబితాలో పేర్లు సైతం తప్పుల తడకగా ఉన్నాయని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకుల విజ్ఞప్తి మేరకు తన పరిధిలో ఉన్న లోపాలను సరిచేస్తూ మిగతా వాటిని రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపిస్తామని ఎంపీడీవో బాబు స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మార్వో సురేష్ తో సమావేశం అయిన ఎంపీడీవో గుండె బాబు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు లేవనెత్తిన అంశాల పై ఆయనతో చర్చించారు. ఓటర్ల జాబితాలో తప్పులను గుర్తించి బి ఎల్ ఓ లకు అందజేయాలని తద్వారా తప్పుల సవరణకు కృషి చేస్తామని ఎమ్మార్వో సురేష్ తెలిపారు. ఓటర్ల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులకు సహకరించాలని కోరారు. ఓటర్ జాబితాను సవరించడం ద్వారా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తౌటం రవీందర్,బాలసాని రమేష్, మౌటం రమేష్, పరశురాములు,బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి మాట్ల వెంకటేశ్వర్లు,బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మండల నాయకులు అశోక్ రెడ్డి, ప్రవీణ్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం



**భీమదేవరపల్లి, ఆగస్టు 30(మేజర్ న్యూస్ సూర్య):** సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి ఇటీవల విడుదల చేసిన ఓటరు జాబితా పై వివిధ రాజకీయ పార్టీల మండల స్థాయి అధ్యక్షులతో శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. ఓటర్ల సవరణ ప్రక్రియ, మార్పులు చేర్పులు, పోలింగ్ బూతులు తదితర అంశాలపై చర్చించారు. సెప్టెంబర్ 2వ తేదీన నిబంధనలకు అనుగుణంగా ఓటరు తుది జాబితా ప్రదర్శించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ పలు గ్రామాల్లో చనిపోయిన ఓటర్లను తొలగించి, ఓటర్ జాబితాను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు చిట్టెంపెల్లి ఐలయ్య, మండల సురేందర్, శ్రీ రామోజు శ్రీనివాస్, బుసమల్ల రాజు, ఆదరి రమేష్, తాడూరి చిరంజీవి పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ కు కదలి రండి



**నడికుడ ఆగస్టు 30 మేజర్ న్యూస్ సూర్య :** సిపిఎస్ అంతం, పి ఆర్ టి యు పంతం అంటూ సెప్టెంబర్ ఒకటో తారీఖున ఛలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి ఆర్ టి యు నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటి ,2004 నుండి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని అప్పటినుండి ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘాలు సిపిఎస్ రద్దు కోరుతూ అనేక విధాలుగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడ సిపిఎస్ రద్దు చేస్తా అనీ తన మేనిఫెస్టోలో కూడా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనివార్య పరిస్థితుల్లో ఉపాధ్యాయులు పోరుబాట పట్టాల్సిన అవసరం వచ్చిందన్నారు.అందులో భాగంగానే సిపిఎస్ అంతం పిఆర్టియు పంతం అనే నినాదంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లగం దామోదర్ రెడ్డి పిలుపుమేరకు ఛలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ మహా ధర్నా కార్యక్రమానికి మండలంలోని సిపిఎస్ ఉపాధ్యాయులు అంతా పెద్ద ఎత్తున తరలివచ్చి తమ యొక్క పోరాట పటిమను తెలుపాలని అదేవిధంగా ఉపాధ్యాయులు వచ్చేటప్పుడు నలుపు రంగు చొక్కా, ప్యాంటు, మహిళ ఉపాధ్యాయులు నలుపు రంగు చీర ధరించి రావాలని అచ్చ సుదర్శన్ అన్నారు.

# విదేశీ వస్తువులు వద్దు..స్వదేశీ వస్తువులే ముద్దు

### - దేశంలోని ప్రతి పౌరుడు విదేశీ వస్తు బహిష్కరణ చెయ్యాలి



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 30.** భారత ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ వస్తువులు వద్దు.. స్వదేశీ వస్తువులే ముద్దు పిలుపు మేరకు దేశంలోని ప్రతి పౌరుడు ఒక్క విదేశీ వస్తువును కూడా తన ఇంట్లోకి తీసుకెళ్లకూడదని సంకల్పించుకోవాలని బిజెపి బయ్యారం మండల అధ్యక్ష, కార్యదర్శులు నాయిని శ్రీనివాస్,తుమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం వారు పాత్రికేయులతో మాట్లాడారు.గతంలో స్వచ్ఛ భారత్, మేకిన్ ఇండియా, కరోనా సమయంలో దేశ పౌరులకు ప్రధాని మోడీ ఇచ్చిన అన్ని పిలుపులు విజయవంతం అయిన సంగతి తెలిసిందేనని,తాజాగా అమెరికా వంటి దేశాలు భారత్ పై పెద్ద ఎత్తున ట్యాక్సులు వేస్తుండడంతో.. భారత ప్రజలు కేవలం స్వదేశీ వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ మేరకు దేశంలోని ప్రతి పౌరుడు ఒక్క విదేశీ వస్తువును కూడా తన ఇంట్లోకి తీసుకెళ్ల కూడదని సంకల్పం తీసుకోవాలన్నారు.అలాగే దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారులు సైతం తమ షాపుల్లో కేవలం స్వదేశీ వస్తువులను మాత్రమే అమ్ముతామని బోర్డులు పెట్టాలని పిలుపునిచ్చారు.అలా గే మేక్ ఇన్ ఇండియా,ఆత్మనిర్భల్ భారత్ మన దేశ బలమని,ఈ స్వదేశీ ఉద్యమం భారత దేశ భవిష్యత్తుకు భరోసానిస్తుందన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



### - జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 30.** బయ్యారం మండల తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో బయ్యారంలోని పోస్టాఫీస్ నందు రాహుల్ గాంధీ కి పోస్టు కార్డుల ద్వారా లేఖలు పంపే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమకారుల ఫోరమ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో 6 గ్యారంటీలను ప్రకటించడం జరిగిందనీ, ఆరవ గ్యారంటీగా ప్రకటించిన ఉద్యమకారులకి 250 గజాల స్థలం,25,000 వేల ఫెన్షన్ ఇస్తామని చెప్పడం జరిగింది. ఇచ్చిన హామీ నీ అమలు చేయాలని ఉద్యమ కారులని గుర్తించడం కోసం ఒక కమిటీ వేయాలని జార్కండ్ తరహాలో ఉద్యమకారులని గౌరవించాలని, సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, గతంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులు పోస్టు కార్డుల ద్వారా హామీలు అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి 2024 లో పోస్టు కార్డుల ధ్వారా కోరడం జరిగిందనీ,ఇప్పుడు ఏఐసీసీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ ని పోస్టు కార్డుల ధ్వారా కోరుతున్నామన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు అనే సాకుతో ఉద్యమకారుల హామీలని నెరవేర్చక పోవడం బాధాకరం అని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీ లలో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ మహిళ బంధువుగా, అదేవిధంగా నిరుద్యోగులకు నోటిఫికేషన్ ఇస్తూ నిరుద్యోగ బంధువుగా, సన్నబియ్యం ఇస్తూ ప్రజా బంధువుగా, రైతులకి రుణమాఫీ,రైతు బందు వేసి రైతు బంధువుగా మారరని అదేవిధంగా తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలని నెరవేర్చి తెలంగాణ ఉద్యమ కారుల బంధువుగా కావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షులు అడిదేల వీరబద్రం,గౌరవ సలహాధారు వన్నం రామారావు,గౌరవ సలహాధారు నాయిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మీసాల వెంకటయ్య, కోశాధికారి భీమనపల్లి యాదగిరి,గుండాల శ్రీనివాస్,దిడ్డీ వీరబాబు, బానోత్ శ్రీనివాస్,మోకాళ్ళ విశ్వేశ్వర్ రావు, సంపత్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పంటలకు సరిపడా యూరియాను పంపిణీ చేయాలి




**గార్ల అగష్టు 30 మేజర్ న్యూస్ ( సూర్య )** యూరియా కొరత కారణంగా పంటలు నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.స్థానిక మంగపతిరావు భవనం లో శనివారం జరిగిన ఆల్ హమాలీ శాఖల కమిటీల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో వేరుశనగ మొక్కజొన్న వరి కంది తదితర పంటలకు యూరియా అవసరం ఏర్పడిందని తెలిపారు.పంటలకు సరిపడా యూరియా ను రైతులకు పంపిణీ చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని జిల్లా అధికారులు యూరియా కోరత లేదని చెప్పుతున్న యూరియా అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు వేసిన పంటలు అదును మీదకు వచ్చాయని ఈ సమయంలో పంటలకు యూరియా అవసరమని జిల్లా మండల అధికారులు దృష్టి సారించి మండలానికి సరిపడా యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల నాయకులు అంబటి వీరాస్వామి అయా శాఖల కార్యదర్శులు మల్లయ్య ఇస్తారి సర్వర్ ప్రవీణ్ అయా శాఖ ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన సదస్సు



**గూడూరు ఆగస్టు 30 మేజర్ న్యూస్ (సూర్య ):** శనివారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆర్ పరశు రాములు అధ్యక్షతన విద్యార్థులకు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన సదస్సును ఏర్పాటు చేశారుఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గిరిధర్ ఈ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మొబైల్ అధికంగా వాడి సైబర్ క్రైమ్ కి గురి కాకుండా జాగ్రత్త గా ఉండాలని విద్యార్థుల లక్ష్యం చదవని పట్టుదలతో విద్యార్థులు చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని, సైబర్ క్రైమ్ వల్ల జరిగే ఆర్థిక అనర్ధాలు గురించి వివరించారు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పరశురాములు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల వల్ల ఆర్థిక స్థితిగతులు చిన్నాభిన్నం అవుతున్నాయని విద్యార్థులు తమ దృష్టిని చదువుపై కేటాయించి క్రమశిక్షణగా కళాశాలకు క్రమం తప్పకుండా వచ్చి బాగా చదువుకొని తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ చిట్టి బాబు, అలాగే హెల్ప్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీమతి గీతా గారు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సైబర్ క్రైమ్ పట్ల అవగాహన చేసుకున్నారు.




## ఓటర్ల జాబితా పై రాజకీయ పార్టీలతో సమీక్ష

- నల్లబెల్లి ఎంపీడీవో పసరకొండ రవి





**నల్లబెల్లి ,ఆగస్టు 30, మేజర్ న్యూస్ సూర్య:** రాష్ట్ర ఎన్నికల ఆదేశాల మేరకు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నల్లబెల్లి ఎంపీడీవో పసరకొండ రవి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల అభ్యంతరాలు స్వీకరించారు. ఓటర్ల డ్రాఫ్టింగ్, అభ్యంతరాలను స్వీకరించి పరిశీలించారు. జాబితా వార్డుల వారీగా సెప్టెంబర్ 2న ప్రదర్శించడం జరుగుతుందన్నారు. నల్లబెల్లి మండలంలోని 29 గ్రామపంచాయతీలకు 252 వార్డులు మరియు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ దేవేందర్, సూపరిండెంట్ అబిత్ అలీ, పి ఆర్ ఏ ఈ అమీర్ ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ,బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, ఎం సి పి ఐ మండల పార్టీ అధ్యక్షుడు కామ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ప్రమాదాల పట్ల రైతులు జాగ్రత్తలు వహించాలి

- డివిజనల్ ఇంజనీర్లు పి.విజయ్, హీరాలాల్



**గూడూరు ఆగస్టు 30 మేజర్ న్యూస్ (సూర్య )** డివిజనల్ ఇంజనీర్ పి.విజయ్ డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ హీరా లాల్ మండలంలోని మచ్చర్ల గ్రామంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తువులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని చెప్పారు. మచ్చర్ల గ్రామంలోనీ రైతులకి ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ కి సూచనలు అందించారు. ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా ఏ ఈ కి సమాచారం అందించాలని కోరారు.విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు. గూడూరు సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.కవిత ఏడిఈఎస్ లక్ష్మణ్ సబ్ ఇంజనీర్ విద్యుత్ సిబ్బంది యాకయ్య, విజయ్ పాల్గొన్నారు.

# చదువు మీద దృష్టి పెట్టాలి
# చెడు ఆలోచనలకు తావివ్వకూడదు

## - షీ టీం ఎస్ఐ సునంద




**నెల్లికుదురు ఆగస్టు 30 మేజర్ న్యూస్(సూర్య)** వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యం అని షీటీం ఎస్ఐ సునంద అన్నారు.జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలోవిద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్సైరమేష్ బాబు, షీ టీంఎస్సై సునందలు మాట్లాడుతూ మహిళలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన నంబర్లు: అత్యవసర నంబర్: 100, షీ టీం వాట్సాప్ నెంబర్ : 8712656935అలాగే,విద్యార్థినిలు టీ-సేఫ్ యాప్ ఉపయోగించడం ద్వారా ప్రయాణాన్ని సురక్షితంగా చేసుకోవచ్చుని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని,అనుమానాస్పద లింకులను క్లిక్ చేసిసైబర్ నేరాలబారినపడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, మహిళా, బాలల రక్షణ చట్టాలు గురించి మైనర్ డ్రైవింగ్ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాస్ రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ డా.ఎ.సుధాకర్ సిబ్బంది, షీటీం, భరోసా, మానవ అక్రమరవాణా నిరోధక విభాగం, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం సీనియర్ లెక్చరర్ శ్రీనివాస్,ప్రకాష్ బాబు, కవిరాజు, నాగేశ్వరావు,సతీష్ యాకన్న,అనిల్, వెంకటేశ్వర్లు, బాబు, మహేందర్, రాంమూర్తి, శ్రీనివాస్ అధ్యాపకేతర బృందం సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవ గొల్ల కురుమల సదస్సును విజయవంతం చేయాలి

## - యాదవులు రాజకీయంగా ఎదగాలి
## - టీపీసీసీ ఓబీసీ విభాగం వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్



**పెద్దవంగర: ఆగస్టు 30 (సూర్య న్యూస్)** యాదవులు రాజకీయంగా ఎదగాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ మహబూబాబాద్ లో జరిగే యాదవ గొల్ల కురుమల సదస్సును విజయవంతం చేయాలని టిపిసిసి ఓబీసీ విభాగం వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న అన్నారు. శనివారం పెద్దవంగర మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో జరిగిన యాదవ, గొల్ల, కురుమల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిసిసి ఓబీసీ విభాగం వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా అభివృద్ధి చెందాలని, రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న యాదవ గొల్ల కురుమ సామాజిక వర్గానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ సెప్టెంబర్ 5 న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యశోద గార్డెన్‌లో జరిగే యాదవ గొల్ల కురుమల సదస్సును విజయవంతం చేయాలని కరపత్రాలు, గోడ పత్రికలను ఆవిష్కరించి,. యాదవ బాంధవు లందరికీ పిలుపునిచ్చారు. మహాభారతంలో పాండవుల వైపు ధర్మం ఉందని భావిస్తూ శ్రీకృష్ణుడు పాండవుల పక్షాన ఉండి గెలిపించిన మార్గాన్ని సమాజం ఆలోచించిందని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆలోచించి బీసీల వాటా బీసీలకే చెందాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు బీసీల పక్షాన నిలబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు ప్రొఫెసర్ కంచ ఐలయ్య, ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య, మహబూబాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొననున్నారని యాదవ సోదరులందరూ తప్పకుండా అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ప్రెసిడెంట్ సూత్రపు రాజు యాదవ్, ఓబిసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మేకల శివ యాదవ్, నాయకులు చెవిటి సధాకర్ యాదవ్, రాసాల సమ్మయ్య యాదవ్, రెడ్డబోయిన గంగాధర్ యాదవ్, బొమ్మరబోయిన రాజు యాదవ్, భారీ వెంకటనారాయణ యాదవ్, ప్రవీణ్ యాదవ్, రమేష్ యాదవ్, సుభాష్ యాదవ్, కుమారస్వామి యాదవ్, మల్లేష్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కడగుట్టతండా సెంటర్ లో ఈసీసీఈడే నిర్వహించిన అంగన్వాడి టీచర్



**కొడకండ్ల,ఆగస్టు30 మేజర్ న్యూస్ సూర్య :** కొడకండ్లమండలంలో ని కడగుట్ట తండా సెంటర్లో శనివారం ఈసీసీఈ డే కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ వి శోభ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు చదువుతోపాటు వారి ఎదుగుదలకు గురించి తదితర వాటి గురించి తల్లులతో చర్చించారు, ప్రతిరోజు పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి చిన్న స్కూల్ హెడ్ మాస్టర్ సతీష్, గ్రామపంచాయతీ కరోబారి శ్రీను, మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి: ఎస్ఐ రాజు




**భీమదేవరపల్లి, ఆగస్టు 30(మేజర్ న్యూస్ సూర్య):** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లు ఇకపై సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్ఐ ఎం. రాజు సూచించారు. శనివారం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో అనుమానితులు, రౌడీషీటర్లకు నిర్వహించిన ప్రత్యేక కౌన్సిలింగ్ లో ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు సమాజంలో మంచి వ్యక్తులుగా మారాలని, ఎటువంటి అసాంఘిక చర్యలు, ఘర్షణలకు దూరంగా ఉండాలని అన్నారు. ఎవరైనా మళ్లీ అక్రమాలు, నేరాలు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్ల ప్రస్తుత జీవన విధానం గూర్చి అడిగి తెలుసుకున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని హెచ్చరించారు.

# సీతారాం రెడ్డిఆశయాలకుమనమందరం బాటలు వేద్దాం

## - సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగయ్య



**నెల్లికుదురు ఆగస్టు 30 మేజర్ న్యూస్(సూర్య)** కమ్యూనిస్టు ఆదర్శప్రియుడు సీతారాంరెడ్డి ఆశయాలను మనమందరం సహకార చేసే దిశగా బాటలు వేద్దామని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగయ్య అన్నారు.శనివారం మండలంలోని బంజర గ్రామానికి చెందిననెలకుర్తి సీతారాం రెడ్డిఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతోవారే స్వగృహంలో గుణగంటి రాజన్న అధ్యక్షతనఏర్పాటు చేసిన సంతాపసభలో సీతారాంరెడ్డి చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగయ్య హాజరై మాట్లాడుతూ తుది శ్వాస వరకు కమ్యూనిస్టు కార్యకర్తగా బతకడం నిజమైన కార్యకర్త అని,ఆయనవిప్లవ భావాలకుఆకర్షితుడే పేద బడుగు బలహీన వర్గాల పజలకోసం పోరాటాలు చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడంలో కార్మికులు,కర్షకులు, రైతులు అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్రనాయకులు రాములు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లాకార్యదర్శి కొత్తపల్లి రవి,శెట్టి వెంకన్న, సమ్మెట రాజమౌళి, సిపిఎం మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు,నాయకులు పెరుమాండ్ల బాబు, నాగన్న, అనిల్, వీరన్న, సాయిలు, నరసయ్య, బాణాల యాకయ్య, ఉప్పలయ్య, యాకుబ్,అశోక్ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పోలింగ్ బూతులపై

# రాజకీయ పార్టీలతో చర్చించిన ఎంపీడీవో





**నెల్లికుదురు ఆగస్టు 30 మేజర్ న్యూస్(సూర్య)** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఇటీవల విడుదల చేసిన ఓటరు జాబితా,పోలింగ్ బూతులపై అభ్యంతరాలు ఉంటే తెలుపాలని ఎంపీడీవో సింగరపు కుమార్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోనిమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సింగరపు కుమార్ వివిధ రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్ల సవరణ ప్రక్రియలో, పోలింగ్ బూతులు తదితర అంశాలపై మార్పులు,చేర్పులు ఏమైనా ఉంటే తెలియపరచాలని అన్నారు.సెప్టెంబర్ రెండవ తేదీననిబంధనలకు అనుగుణంగా తుది జాబితా వెలువరచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలనాయకులు ఎదల్లయాదవరెడ్డి, వెంకట్ రెడ్డి,గొల్లపల్లిప్రభాకర్ గౌడ్,యాదగిరిరెడ్డి, భీముడునాయక్, వీరగాని మల్లేశంగౌడ్, బైసస్వామి, పట్నంశెట్టి నాగరాజు, ఆకులవెంకన్న, గోగులమల్లయ్య, ఆకుల కొమురయ్య, ఎడ్ల మహేష్, పెరమాండ్ల జగన్, గుగులోతు మధు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ మెడికవర్ ఆసుపత్రిలో అరుదైన

# వ్యాధి నిర్ధారణ, చికిత్స విజయవంతం



**వరంగల్, ఆగస్టు 30 మేజర్ న్యూస్(సూర్య)** వరంగల్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు ఒక అరుదైన, ప్రాణాపాయమైన వ్యాధి హీమో ఫాగోసిటిక్ లింఫోహిస్టియోసైటోసిస్ ను విజయ వంతంగా గుర్తించారు. ఈ కేసు ఎప్స్టీన్- బార్ వైరస్ కారణంగా ప్రేరేపించబడింది. హెచ్ ఎల్ హెచ్ అనేది రోగనిరోధక వ్యవస్థలో తీవ్రమైన ప్రతిచర్యతో కూడిన ప్రమాదకర పరిస్థితి.ఈబీవీ సోకిన తర్వాత రోగనిరోధక కణాలు అదుపు తప్పి అధిక సైటోకైన్స్ ఉత్పత్తి చేస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా ఇది చాలా అరుదుగా కనిపించే వ్యాధి. ప్రతి సంవత్సరం సుమారు మిలియన్ మందిలో 1.2 కేసులు మాత్రమే గుర్తించబడుతున్నాయి. రోగి, 26 ఏళ్ల గృహిణి, రెండు వారాలుగా తీవ్ర జ్వరం, బలహీనత, కడుపు నొప్పి, శ్వాసకోసంలో ఇబ్బందులతో ఆసుపత్రిలో చేరారు. పరీక్షల్లో ప్లేట్లెట్లు 45,000 వరకు తగ్గడం, లివర్ ఎంజైమ్స్ పెరగడం, ఫెరిటిన్ స్థాయి 2000 ఎన్జిఎంఎల్ కంటే ఎక్కువగా ఉండడం, ట్రైగ్లిజరైడ్స్ 6000 ఎం జి డి ఎల్, ఫైబ్రినోజెన్ 120 ఎం జి డి ఎల్, బోన్ మారో బయాప్సీ మరియు ఈబీవీ ఎల్జీఎం పాజిటివ్ అని తేలింది. వైద్య బృందం వెంటనే హెచ్ ఎల్ హెచ్ ప్రోటోకాల్ ఆధారంగా ఐవి డెక్సామెథాసోన్ చికిత్స ప్రారంభించి, అత్యవసర వైద్య సహాయం అందించింది. కేసు చాలా క్లిష్టమైనది. ఆలస్యమైతే ప్రాణాపాయం తప్పదు. సమయానికి నిర్ధారణ చేసి సరైన చికిత్స ఇవ్వడం వల్ల రోగిని స్థిరపరచగలిగామని డాక్టర్ ఏ. వెంకటేశ్వర్ రావు, కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ & హెపటాలజిస్ట్ పేర్కొన్నారు.

MEDICOVER
HOSPITALS
WARANGAL

## గణేష్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం




**తరిగొప్పుల ఆగస్టు 30 మేజర్ న్యూస్ సూర్య** తరిగొప్పుల మండల కేంద్రంలోని గణేష్ నవరాత్రుల్లో భాగంగా గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని వద్ద శనివారం రోజున అన్న దానాన్ని నిర్వహించారు తీర్థ ప్రసాదాలను స్వీకరించినందుకు తరిగొప్పుల మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి ఆ గణనాధుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు 25 సంవత్సరాలుగా నిర్విరావంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆ గణనాధుని ఆశీర్వాదంతో గణేష్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని యూత్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో అర్చకులు చెప్పాల సతీష్ శర్మ యూత్ సభ్యులు శ్రీకాంత్ రంజిత్ శ్రావణ్ రాజు శ్రీను రంజిత్ నరేష్ రాకేష్ సతీష్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## పౌర హక్కుల దినోత్సవం





**తరిగొప్పుల ఆగస్టు 30 మేజర్ న్యూస్ సూర్య** చట్టాల పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆర్ఐ ఆంధ్రయ్య అన్నారు తరిగొప్పుల మండలంలోని అక్కరాజుపల్లిలో శనివారం రోజున ఔరహక్కుల దినోత్సవం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాల పైన అవగాహన కలిగి కలిగి ఉండడంతో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఫలాలు పథకాల వివరాలు తెలుసుకొని సక్రమంగా ప్రజలకు అందుతున్నాయా అనే విషయాలు తెలుసుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రత్న గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరీ కుంకుమ పూజలు



**ఎనుమాముల, ఆగస్టు 30, మేజర్ న్యూస్:** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపం వద్ద శనివారం ఘనంగా గౌరీ లక్ష్మీదేవి కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు శేషు వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు.నగరంలోని 14 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ బీసీ బహుజన జిల్లా అధ్యక్షుడు అడుప మహేష్ సతీమణి నాగలక్ష్మి కొడుకు రాహుల్, మహిళలు కొత్తపెల్లి లక్ష్మి,నాయిని వసంత,విగ్రహ దాత శోభ, నాద్రే రమ, తేట్టె రాజమణి పూజలు నిర్వహించారు.

# సెప్టెంబర్ 1వ తేదీన జరగబోవు పాత పెన్షన్ సాధన సభ కార్యక్రమం విజయవంతం చేయాలి

## - పాలకుర్తి యూనిట్ అధ్యక్షులు బక్క మహేష్ యాదవ్ , కార్యదర్శి కాసర్ల రాజు కోశాధికారి రమేష్ బాబు




**పాలకుర్తి ఆగస్టు 30 మేజర్ న్యూస్ (సూర్య)** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసి (టీజీజాక్)పిలుపు మేరకు, టీజీజాక్ జిల్లా అధ్యక్షులు ఖాజా షరీఫ్ గారు,టీఎన్జీవో జిల్లా కార్యదర్శి పెండేల శ్రీనివాస్ లఆదేశాల మేరకుకార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో యూనిట్ పరిధిలోని పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల మండలాల్లో శనివారం భోజనవిరామ సమయంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీ ఎస్ పెన్షన్ ను పునరుద్ధరించాలని 01.09.2025 నాడు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం యందు ఉదయం 11:00 గంటలకు జరుగు నిరసన కార్యక్రమానికి మరియు అదే రోజు మధ్యాహ్నం 3:00 గంటలకు హైదరాబాద్ ఆర్టీసీ కళాభవన్ నందు జరుగు పాత పెన్షన్ సాధన సభ కార్యక్రమానికి సిపిఎస్ ఉద్యోగులందరూ తరలి వచ్చి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. అదేవిదంగా టీజీజాక్ గోడపత్రికలు ప్రచురిం చడమైనది. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యదర్శులుఫోరం అధ్యక్షులు వెంకటేశ్వరచారి, పాలకుర్తి గిర్ధవార్ రాకేష్, యుగంధర్, సతీష్,నవీన్, శ్రీధర్, అనురాధ, ప్రియాంక, ప్రశాంత్ మరియు వివిధ శాఖల సిపిఎస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దుకై మహాధర్నాను విజయవంతం చేయాలి

**నర్సింహులపేట,ఆగస్టు30 సూర్య మేజర్ న్యూస్** సిపిఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న చేపట్టనున్న చలో హైదరాబాద్ మహాధర్నాను ఉపాధ్యాయ మిత్రులందరు విజయవంతం చేయాలని పిఆర్టియు టిఎస్ మండల బాధ్యులు ఎర్ర పూర్ణచందర్ కోరారు. శనివారం మండల



కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉద్యోగ ఉపాధ్యాయుల అందరికీ శాపం గా మారిన సిపిఎస్ (కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్) విధానాన్ని రద్దు చేసి అందరికీ ఓపి ఎస్ వర్తింపజేయాలని శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దుకై ఇందిరా పార్కులో చేపట్టిన మహా ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయ మిత్రులందరు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ,రాష్ట్ర నాయకులు నరసింహ రెడ్డి,జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి,జయపాల్ రెడ్డి, జగన్,ఉగ్ర రాములు,కూన నరేందర్ సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ లో రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన సిరి చందన



**భీమదేవరపల్లి, ఆగస్టు 30(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మోర సిరి చందన బీటెక్ ఈఈఈ లో రెండు గోల్డ్ మెడల్స్ సాధించింది. ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ ఈఈఈ విద్య నభ్యసించిన సిరి చందన యూనివర్సిటీ టాపర్ గా నిలిచి, అలాగే ట్రిపుల్ఈ బ్రాంచ్ ఫస్ట్ వచ్చి రెండు గోల్డ్ మెడల్స్ ను సాధించింది. ఈ మేరకు శనివారం యూని వర్సిటీలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే 2025 వేడుకల్లో వీసీ ప్రొఫెసర్ కుమార్ ములుగురం చేతుల మీదుగా ఈ మెడల్స్ ను స్వీకరించింది. సిరి చందన తల్లిదండ్రులు కుమార్, లత ముల్కనూరులో ఫోటో స్టూడియో నడిపిస్తున్నారు. తన కృషితో విశేష ప్రతిభ కనబరిచిన సిరి చందన గోల్డ్ మెడల్స్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



# గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులు అరెస్ట్

## - సీఐ రవి కుమార్



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 30:** మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్,డిఎస్పి తిరుపతి రావు అదేశానుసారంగా బయ్యారం మండలం కేంద్రం జగ్గుతండా ఎక్స్ రోడ్ వద్ద బయ్యారం ఎస్ఐ తిరుపతి తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా తిరుగుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి దగ్గర నుండి 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రవి కుమార్ తెలిపారు. శనివారం నిందితుల వివరాలు విలేకరులకు తెలియజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితులు ఇర్సులాపురం గ్రామానికి చెందిన గుడ్ల సాయి, బయ్యారం గ్రామానికి చెందిన మక్కాల నవీన్,గార్ల మండలం, గుంపెల్లగూడెం కీ చెందిన రెబెల్ల సాయి ప్రకాష్,వరంగల్ జిల్లా పొన్నేకల్ గ్రామానికి చెందిన జన్ను దిలీప్ తో పాటు ఒక బాల నేరస్తుడిని అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ తిరుపతి తెలిపారు. నిందితుల దగ్గర నుండి 300 గ్రాముల గంజాయి,3 ద్విచక్ర వాహనాలు, 3 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసు కొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు సీఐ రవి కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో సెకండ్ ఎస్ఐ ఎస్డి. మైబూబి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల కు బ్యాగుల పంపిణీ



**గార్ల అగష్టు 30 మేజర్ న్యూస్ ( సూర్య ):** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పరిధిలోని పెద్ద కిష్టాపురం గ్రామపంచాయతీ అంజనాపురం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థుల కు అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు భానోత్ మంగీ లాల్ తన వంతుగా ఎంఈఓ వీరభద్రం చేతులు మీదుగా బ్యాగులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయలు మంగీ లాల్ మాట్లాడుతూ విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు సుందర్ కుమార్ యుటిఎఫ్ కార్యదర్శి ఎస్ మంగయ్య శాంసింగ్ చిలుక బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓటర్ లిస్టులో అభ్యంతరాలు ఉంటే తెలపండి

## - ఎంపీడీవో రాధిక



**నర్సింహులపేట,ఆగస్టు30 సూర్య మేజర్ న్యూస్.** ఓటర్ లిస్ట్ లో అభ్యంతరాలు ఉంటే తెలపండి ఎంపీడీవో రాధిక. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధిక వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారమే చివరి తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీల అభిప్రాయాలు తెలపాలని ఓటర్ జాబితా రూపొందించబడుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు నాయకులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి




- తహసీల్దార్ కి బీజేపీ నాయకుల వినతిపత్రం అందచేత

పాలకుర్తి ఆగస్టు 30 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరుతూ, శనివారం పాలకుర్తి తహసీల్దార్ కి బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పాలకుర్తికి విద్యా రంగంలో అన్యాయం జరిగిందని, గత ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో విద్యాసంస్థలు ఏర్పాటు చేయకుండా పక్క మండలాలకు తరలించాయని ఆయన విమర్శించారు. పాలకుర్తి విద్య పరంగా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తక్షణమే తమ నిర్ణయాన్ని మార్చుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. లేదంటే బీజేపీ మండల పార్టీ తరపున ఎలాంటి ఉద్యమానికైనా సిద్ధమని తెలిపారు. పాలకుర్తిలో స్థలం లేనట్టుగా చెప్పడం కూడా సరికాదని, అందుకే ఎమ్మార్వోకు కూడా వినతి పత్రం అందించామని, ఆయననే ప్రభుత్వ స్థలం చూపెట్టాలని కోరినట్లు చెప్పారు. స్థలం లేదంటే అవసరమైతే రైతులు స్వచ్ఛందంగా స్థలాన్ని ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పాలకుర్తి విద్యారంగ అభివృద్ధి కోసం ప్రజలు, రైతులు, ప్రతి ఒక్కరు కూడా రెడీగా ఉన్నారని ఆయన చెప్పారు. పాలకుర్తిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయకుంటే ఉద్యమానికి వెనుకాడబోమని తెలిపారు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి అధికారులకు కలిసి వినతిపత్రం అందిస్తామని, ఇది ఆరంభం మాత్రమేనని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలం విషయంలో నిర్ణయం మారకపోతే వదిలే ప్రసక్తే లేదని, పాలకుర్తిలో అందరి భాగస్వామ్యంతో గట్టిపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.బీజేపీ జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, పార్టీ మండల అధ్యక్షుడు మారం రవి కుమార్ లు మాట్లాడుతూ పాలకుర్తి ప్రజలు విద్య పరంగా ఎప్పటి నుంచో వెనుకబడ్డారని, ఇప్పుడు మరోసారి అన్యాయం జరుగుతున్నట్లు ఆయన ఆరోపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం ప్రజల న్యాయబద్ధమైన డిమాండ్ ను ప్రభుత్వం పట్టించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో , జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శులు దేవరాజు, సోమేశ్వర్,పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య

కొడకండ్ల: ఆగస్టు30 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలో గౌడ కమ్యూనిటీ భవనం లో కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభ దేశగాని శ్రీశైలం అధ్యక్షతన శనివారం జరిగగా , ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15% రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదని, సొసైటీ టి ఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వవలసిన పెండింగులో ఉన్న ఎక్స్గ్రేషన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే సేఫ్టీ మోకులు వృత్తి చేసేవారందరికి ఇవ్వాలని ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలని, మెడికల్ బోర్డు విధానం తొలగించాలని, గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలని, కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగ పడే ద్విచక్ర వాహనాలు



ఇవ్వాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలనీ లేదా కొనివ్వాలనీ, టిడిపి ప్రభుత్వం హయాంలో ఇచ్చిన 439 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించాలనీ, తాటి, ఈత, జీసుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలి నీరా,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు జిల్లా కేంద్రంలో నెలకొల్పాలనీ, గౌడ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కొత్త చట్టం తీసుకరావాలని, వేతన గీత కార్మికులకు అసోషియేట్ మెంబర్షిప్ ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలనీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలనీ, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలి అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు పొడిశెట్టి వెంకన్న, గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట శ్రీనివాస్ ,గోపా అధ్యక్షులు కారిపోతుల దయానంద్, దూలం సతీష్,మల్లయ్యా, చంద్రమౌళి,నర్మేట శేఖర్,పల్లె ఉప్పలయ్య, పసన శ్రీనివాస్ ,కప్పల లింగయ్య, కత్తి ఉప్పలయ్య,అన్ని గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు మెంబెర్స్ పాల్గొన్నారు.

## డీఎస్ పీ జిల్లా కార్యదర్శిని పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు ఆగస్టు 30, మేజర్ న్యూస్ (సూర్య): శనివారం ఆత్మకూరు మండలంలోని బుడంపాడు గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీ అనుమకొండ జిల్లా కార్యదర్శి మైదం రవి తండ్రి మైదం పోచయ్య దశదినకర్మ కు ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు మండల యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సిలువేరు రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు సిలువేరు అశోక్ ఇమ్మడి చిరంజీవి ఇమ్మడి సలాం తదితరులు హాజరై మృతుని చిత్రపటానికి పూలాభిషేకం చేసి, మైదం రవిని పరామర్శించి ధైర్యం చెప్పారు ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## గణపతి మండపంలో 35 మంది చిన్నారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన



కాజీపేట ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలం డీజిల్ కాలనీ రైల్వే కోటర్స్ ల ఆవరణలలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ వారిచే 46 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు విశేష అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దువ్వ రేణుక రాజ్ సదా శ్రీ కూచిపూడి నృత్య ఆలయం వారి శిష్య బృందం నృత్య ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఈ మిత్ర ప్రదర్శనలో 35 మంది చిన్నారులే పాల్గొన్నారు. గణపతి నవరాత్రుల కార్యక్రమాలను పి సూర్యారావు, సురేష్, ఆంజనేయులు, శంకరయ్య, పద్మారావు, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.

# వినూత్న విఘ్నేశ్వరుడు

- దోర్నకల్ లో వెలిసిన ఫ్లకాడ్ వినాయకుడు



దోర్నకల్ ఆగస్టు30: మేజర్ న్యూస్ (సూర్య) దోర్నకల్ పట్టణంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలపై వినూత్న నిరసన చేపట్టాడు ఓ యువకుడు గణపతి నవరాత్రుల సందర్భంగా అక్కడక్కడ వినాయక విగ్రహాలు నెలకొల్పి పూజలు చేయడం మనం చూస్తూంటం ఇందులో భాగంగా పట్టణానికి చెందిన యూనైటెడ్ దోర్నకల్ వ్యవస్థాపకులు,లాయర్ కుందోజు లవన్ కుమార్ వినూత్న ఆలోచించి పట్టణ సమస్యలను ఫ్లకాడ్ ద్వారా వినాయకుని తయారుచేసారు.తాను రూపొందించిన ఫ్లకాడు వినాయకుడిని పట్టణ వీధుల్లో ఊరేగించి సమస్యలను ఏకరువు పెట్టాడు.స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో సమస్యలతో కూడిన ఫ్లక్కాడ్ వినాయకుడిని ప్రతిష్ఠించారు.ఫ్లక్కాడ్ వినాయకుని పూలమాలతో అలంకరించి పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వినూత్న వినాయకుని తయారుచేసిన సోషల్ యాక్టివిటీస్ అడ్వకేట్ కుందోజు లవన్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా పట్టణంలో అపరిష్కృతంగా ఉన్న ఇంటర్,డిగ్రీ కళాశాల నిర్మాణం,100 పడకల ఆసుపత్రి,అంతర్గత సిసి రోడ్లు, కూరగాయల మార్కెట్ నిర్మాణంతో పాటు పారిశుద్ధ్యం చెత్త సేకరణ,వీధికుక్కలు,పందుల నివారణ పై గతంలో అనేక మార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసిన నేటికి పరిష్కరించబడలేదన్నారు. ఇందుకు నిరసనగా విఘ్ననాథుడికి సమస్యలు వివరించి పరిష్కారం చూపాలని కోరడం జరిగిందన్నారు. సమస్యలు పరిష్కరించేలా అధికారులకు హితభోద చేయాలని కోరారు.

## గుడివాడ విగ్నేశ్వర స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన సీపి జానకిరామ్ రెడ్డి



పాలకుర్తి ఆగస్టు 30 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో గత కొద్ది సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య పూజలు అందుకుంటూ కొలువై ఉన్నటువంటి గుడివాడ విగ్నేశ్వర స్వామి ని పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు చారగొండ్ల శివ,కాటబత్తిని రమేష్,తాళ్లపల్లి రామకృష్ణ, సింగవెంకటరాజ్, కందుకూరి రాజేంద్ర చారీ, కృష్ణ పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

- మహిళపై అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకోం
- మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి

**ఆత్మకూరు ఆగస్టు 30, మేజర్ న్యూస్ (సూర్య):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు ఆదేశాల అనుసారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఇటీవల బీహార్ లో బహిరంగ సభలో నరేంద్ర మోడీ తల్లి మీద మహిళల మీద అనుచిత వ్యాఖ్యలు ఆసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఈరోజు మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది రాహుల్ గాంధీ వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్, వంగాల బుచ్చిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత ,మండల ప్రధాన కార్యదర్శులు బయ్యు పైడి ఆచార్య రవ్వ శివప్రసాద్ ,బోల్లెపల్లి రాజు పోగుల యాదగిరి బూర దశరథం తోట మల్లేశం మోరె ఐలయ్య కుక్కల కుమారస్వామి కుక్కల సదయ్య నన్నెబొయిన రమేష్ కొన్నె రాజు టెంకురాల రామారావు వరికెల రామకృష్ణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి మండలంలో ఘనంగా కళా ఉత్సవ్

- ప్రతి ఒక్క విద్యార్థి ప్రతి ఒక్క సంస్కృతిని ప్రతి ఒక్క సాంప్రదాయాన్ని గౌరవించాలి
- పాలకుర్తి మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య




**పాలకుర్తి ఆగస్టు 30 మేజర్ న్యూస్ (సూర్య)** విద్యార్థుల్లో కళాత్మక ప్రతిభను పెంపొందించడానికి, ప్రోత్సహించడానికి ప్రదర్శించడానికి చేపట్టిన ఒక కార్యక్రమం విద్యార్థులకు కళలను అన్వేషించడానికి, వారి ప్రతిభను ప్రదర్శించడానికి మరియు వారి వారసత్వాన్ని తెలియజేయడానికి ఒక వేదికను అందిస్తుందన్నారని పాలకుర్తి మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నృత్యం, సంగీతం, నాటకం, దృశ్య కళలు (చిత్రలేఖనం, శిల్పం) వంటి వివిధ కళా రంగాలలో పాల్గొన్నారు . ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్క సంస్కృతిని ప్రతి ఒక్క సాంప్రదాయాన్ని గౌరవించాలని అది స్టూడెంట్స్ లెవల్ నుంచే జరగాలని ఇది చాలా ఇంపార్టెంట్ అని ఆల్ రౌండ్ డెవలప్మెంట్ ఆఫ్ ది స్టూడెంట్ అని ఎడ్యుకేషన్ మీన్స్ నాట్ ఫర్ మార్క్స ఎడ్యుకేషన్ మీన్స్ ఫర్ బిహేవియర్ చేంజ్ అని ఆయన అన్నారు.అందులో భాగంగా 2015 నుంచి కళోత్సవం నిర్వహిస్తున్న2025 లో ఇంత ఘనంగా మండల స్థాయిలో నిర్వహించుకున్నాం అన్నారు. ప్రథమ స్థాయి లో వచ్చిన వాళ్ళు జిల్లా స్థాయికి వెళ్తారని అక్కడి నుంచి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ఉంటుందన్నారు.మన పాలకుర్తి మండలం లోపాల్గొన్నవిద్యార్థులు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి దాకా వెళ్లారన్నారు. ప్రతి ఇయర్ ఈవెంట్ ఉంటుందని దీంట్లో ఉన్నటువంటి ఆ ఈవెంట్స్ అన్ని దృష్టిలో పెట్టుకొని ఖచ్చితంగా పర్ఫామెన్స్ దేనికి ఇవ్వాలో దానికి ఇన్స్ట్రక్షన్స్ ఏంటి అని దాన్ని జడ్జిమెంట్ కి ఎట్లా ఉంటుందో చూసి టీచర్స్ విద్యార్థులను పంపించాలని అద్భుతాన్ని సృష్టించాలన్నారు.ఇక్కడ నుంచి వెళ్ళిన ప్రతి ఆక్టివిటీ కూడా మండల్ ని రిప్రజెంటివ్ చేయాల్సి ఉంటుందని మన మండలం టాప్ రావాలని ఆశించారు.ప్రతి సంవత్సరం ఈవెంట్ ఉంటుందని ఒక అకాడమిక్ యాక్టివిటీగా అకాడమిక్ క్యాలెండర్లో పార్ట్ ఆఫ్ యాక్టివిటీగా ఆయా స్కూల్ లలో ఈవెంట్స్ అన్నిటిని నోట్ చేసుకొని దానికి సంబంధించిన థీమ్స్ కి రెడీగా పెట్టుకోవాలన్నారు. లాస్ట్ టైం మన మండలం నుంచి జాతీయస్థాయిలో కూడా వావిలాల స్కూల్ విద్యార్థులు ఒక ఈవెంట్ లో వెళ్లడం జరిగిందని అన్నారు. తెలుగు బుర్ర కథలు విద్యార్థులు మళ్ళీ గుర్తు చేశారన్నారు.పెర్ఫార్మ్ చేసిన చిన్నారులకు ప్రోత్సహించలన్నారు.విజేత కొరకు కాదు పర్ఫామెన్స్ఇంపార్టెంట్ అని విజేతలు అవ్వడం కొందరే అవుతారన్నారు. విద్యార్థులు పర్ఫామెన్స్ చక్కగా చేశారన్నారు. స్టోరీ టెల్లింగ్ అంటే ఒక్కరే కాదు చెప్పేది ఇద్దరు చెప్పాలని అన్నారు.బుర్రకథ,మిమిక్రీ, రోల్ ప్లే,షార్ట్ ప్లే, ఇవన్నీ ఒకటే కేటగిరి కిందికి వస్తాయని దాంట్లో నలుగురు కావచ్చు ఒక్కరి కంటే ఎక్కువ ఉండాలని అన్నారు. మన మండలానికి పేరు వచ్చేటట్లుగా ప్రయత్నం చేయాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు గమనించాలని ప్రోగ్రామ్స్ మళ్లీ జిల్లా స్థాయిలో ఒకటవ సెప్టెంబర్ న ఏకశిలా బిఈడి కళాశాల జనగామ యందు ఉంటుందని చెప్పారు. గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులు 9 గంటలకు అక్కడికి చేరుకోవాలి.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ శోభారాణి,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ అంజయ్య మండలంలోని యూనియన్ బాధ్యులు, జడ్జిమెంట్ లో పాల్గొన్నటువంటి ఉపాధ్యాయులు గైడ్ టీచర్స్ సీనియర్ ఉపాధ్యాయుడు రమేష్ స్టాఫ్ సెక్రటరీ బలరాం, జడ్జ్ గా వ్యవహరించినటువంటి శేషగిరి రావు, సూర్య ప్రకాష్, శ్రీహరి, శ్రీ గౌరీ, నరసింహమూర్తి, పిడి సోంమల్లు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ శ్రేణులు



**పాలకుర్తి ఆగస్టు 30 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లి పై అనుచిత వాక్యాలు చేసిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్,పార్టీ జిల్లా కార్యదర్శి దుంపల సంపత్ లు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పతనాన్ని తట్టుకోలేక రోజు రోజుకు బిజెపి చెందుతున్న అభివృద్ధి నీజీర్ణించుకోలేక నరేంద్ర మోడీ గారి తల్లిపై , నరేంద్ర మోడీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని పద్ధతి మార్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, నియోజక వర్గ సోషల్ మీడియా నాయకులు రామారావు,మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు,పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్,శ్రీనివాస్,కుమార్ పాల్గొన్నారు ..

# సెక్యూరిటీ గార్డ్ జిల్లపెల్లి సుధాకర్ మరణం పట్ల సంతాపం



**హనుమకొండ, ఆగస్టు 30 :** కాళోజీ హెల్త్ యూనివర్సిటీ లో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డ్ జిల్లపెల్లి సుధాకర్ మరణం పట్ల ప్రెసిడెంట్ గన్ రెడ్డి రోహిత్ , చీఫ్ ప్రెసిడెంట్ జంగం గణేశ్ , వైస్ ప్రెసిడెంట్ బన్న శ్రీనివాస్ , గోనెల స్రవంతి సంతాపం తెలిపారు. మన సంఘం ఈసీ తీర్మానం ప్రకారం అతని కుటుంబానికి అభయ నిధి నుండి 5000/- రూపాయలు, సభ్యత్వం నుండి అతని యొక్క పొదుపులు 1200/- రూపాయలు వారి వారి కుటుంబానికి అందజేశారు. కే ఎన్ ఆర్ యు హెచ్ ఎస్ ఓ ఈ ఎస్ సంఘం సభ్యుల తరఫున సెక్రటరీ ద్రాక్షపెల్లి అనీష్ , ట్రెర్షర్ రాయిని రవీందర్ తదితరులతో కలిసి వారి అభయ నిధి రూ.7200 లు వారి కుమారులకు అందజేశారు. వారి కుమారులకు ధైర్యం చెప్పిన అనంతరం సేక్యూరిటీ గార్డ్ జిల్లపెల్లి సుధాకర్ కు ఘనంగా నివాళులర్పించారు.

# కొడకండ్ల అంగన్వాడీ1,2,3 సెంట్రల్ల లో ఈసీసీఈ డే,నిర్వహించన అంగన్వాడి టీచర్స్



**కొడకండ్ల,ఆగస్టు30 మేజర్ న్యూస్ (సూర్య)** కొడకండ్లమండలంలో ని 1,2,3 సెంటర్ల లో శనివారం ఈసీసీఈ డే కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు చదువుతోపాటు వారి ఎదుగుదలకు గురించి తదితర వాటి గురించి తల్లులతో చర్చించారు, ప్రతిరోజు పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి టీచర్స్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది.